Title Code:T/TG/2024/0625/0392/884
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, మే 28, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## విద్యా సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్తాం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



న్యూ డిల్లి మే 27 : అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థులు, అక్రమ వలసదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలు కారణాలతో విదేశీ విద్యార్థుల వీసాలను (US Visa) రద్దు చేస్తూ.. వారిని దేశం నుంచి బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా భారత్ సహా యూఎస్‌లో ఉంటున్న విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు

(మిగతా 2వ పేజీలో)

## సర్దార్ పటేల్ మాటలను నెహ్రూ ప్రభుత్వం పట్టించుకోలేదు: ప్రధాని మోదీ



గాంధీనగర్, మే 27 : రెండు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది 1947లోనే కాశ్మీర్‌లోని ఉగ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సింది అని మోదీ అన్నారు. విభజన తర్వాత మొదటి ఉగ్రవాద దాడి జరిగిన సమయంలో తగిన రీతిలో బుద్ధిచెప్పి ఉంటే దశాబ్దాల నుంచి భారత్ ఉగ్రవాదం ముప్పు ఎదుర్కొనేది కాదన్నారు. గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదం అనేది భారతదేశం ఎన్నో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న పరిష్కరించని అతిపెద్ద సమస్య. 1947లో పాకిస్తాన్ నుంచి తొలి దాడి జరిగిన సమయంలోనే సైన్యాన్ని రంగంలోకి దింపాలని అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సూచనను తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పట్టించుకోలేదు. ఒకవేళ ఆనాడు సర్దార్ పటేల్ సూచన మేరకు భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఎదురుదాడి చేసి ఉంటే పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అనే సమస్య, ఉగ్రవాద సమస్య సైతం భారత్‌కు తప్పేవి. “1947లో అఖండ భారతదేశం మూడు ముక్కలైంది. స్వాతంత్ర్యం వచ్చిన రాత్రి కాశ్మీర్ గడ్డపై మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. భారత్ (కాశ్మీర్ లోని) భూభాగాన్ని పాకిస్తాన్ ‘ముజాహిదీన్’ పేరుతో బలవంతంగా ఆక్రమించగా అది పీఓకే అయింది. ఆ రోజు, ముజాహిదీన్లపై దాడి చేసేందుకు సైన్యాన్ని ఆదేశించి ఉంటే వారిని మృత్యువు వరించేది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (%ూాఖ%) ని భారత్ తిరిగి స్వాధీనం చేసుకునే వరకు సైన్యాన్ని వెనక్కి రప్పించకూడదని సర్దార్ పటేల్ ఆనాడే కోరారు. కానీ సర్దార్ మాటలను అప్పటి ప్రధాని, ప్రభుత్వం పట్టించుకోలేదు’ అని

(మిగతా 2వ పేజీలో)





# నేను నిత్య విద్యార్థిని

### ::: ఏపీ సీఎం చంద్రబాబు

నేను నిత్య విద్యార్థిగా ఉంటాను. ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతాను. కార్యకర్తలే నాకు ఆయుధాలు. మీరు నేనూ కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు. పాజిటివ్ పాలిటిక్స్ మన విధానం, రాష్ట్రం ఫస్ట్ అనేది మన సంకల్పం. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాడాము. అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన అందిస్తున్నాము. ప్రజల ఆస్తులు, ప్రజల హక్కులకు రక్షణ కల్పించాం. ఇకపైనా చేస్తాం. భావితరాల భవిష్యత్ కు అవసమైన పాలసీలు తెచ్చాం. పాజిటివ్ పాలటిక్స్ తో రాజకీయాల్లో విలువలు పెంచిన పార్టీ టీడీపీనే. నేడు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీల్లో టీడీపీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారంటే అదీ మన సత్తా. మనది మోస్ట్ సక్సెస్ ఫుల్ మోడల్. ప్రజలిచ్చిన తీర్పును ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాలకే ఉపయోగించాం. సొంత అవసరాలకు వాడలేదు. వాడము. అదే టీడీపీ చిత్తశుద్ధి. మన పార్టీ విధానాలు, మన ఆలోచనలు దేశంలో ఇతర పార్టీలకు బ్లూ ప్రింట్ గా నిలిచాయి.

రాజకీయాల్లో సామాజిక న్యాయం టీడీపీ తెచ్చిన అతిపెద్ద విప్లవం. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చాం. 40 ఏళ్లకు ముందే బీసీలను రాజకీయాల్లో భాగస్వాములు చేశాం. ఇదే టీడీపీని తిరుగులేని శక్తిగా మార్చింది. మన తర్వాత దేశంలో అన్ని పార్టీలు బీసీలను గుర్తించే పరిస్థితి వచ్చింది. సంస్థాగతంగా దేశంలో బలమైన పార్టీ టీడీపీ. ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టి కోటి సభ్యత్వాలను 45 రోజుల్లోనే పూర్తి చేసిన ఏకైక పార్టీ టీడీపీ.

**జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర**

జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో టీడీపీ కీలకపాత్ర పోషించింది. వాట్ ఏపీ థింక్స్ టుడే... ఇండియా థింక్స్ టుమారో అనేది అనేక సార్లు నిరూపణ అయ్యింది. విద్యుత్ సంస్కరణలు, పీపీపీ విధానంలో మౌలిక సదుపాయాలు, ప్రజల వద్దకు పాలన, జవాబుదారీ వ్యవస్థ వంటివి దేశానికి పరిచయం చేశాం. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీ విధానంలో నూతనత్వం తీసుకొద్దాం. కడప గడ్డపై జరుగుతున్న మహానాడులో అనేక నిర్ణయాలు చర్చించి భావితరాల భవిష్యత్‌కు కార్యక్రమ రూపకల్పన చేస్తాం. ఈ మహానాడు భవిష్యత్‌ను

(మిగతా 2వ పేజీలో)



# వ్యూహామా... వ్యూహాత్మకమా!

### తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా కవిత లేఖ

హైదరాబాద్, మే 27, (వాయిస్ టుడే)

కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో అంతర్గత సంక్షోభం తీవ్రమవుతున్న తరుణంలో, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ మౌన వ్యూహాన్ని అవలంబిస్తున్నారు. కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి. కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా, ఆమెకు వ్యతిరేకంగా కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ సందర్భంలో కేసీఆర్ కామ్ అవడం పార్టీ భవిష్యత్తుపై సందేహాలను రేకెత్తిస్తోందిమే 2, 2025న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన ఆరు పేజీల లేఖ ఇటీవల బహిర్గతమై తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఈ లేఖలో కవిత, ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ వెండి జూబిలీ సభలో కేసీఆర్ ప్రసంగం “పంచ్” లేకుండా ఉందని, బీజేపీపై కేవలం రెండు నిమిషాలు మాత్రమే విమర్శించారని, ఇది పార్టీ బీజేపీతో జట్టు కడతుందనే అనుమానాలకు దారితీసిందని పేర్కొన్నారు. అలాగే, 42% బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ బిల్లు, ఉర్దూ భాషను ప్రస్తావించకపోవడం వంటి అంశాలపై కేసీఆర్ నిశ్శబ్దం వహించారని విమర్శించారు. పార్టీ నాయకులు, క్యాడర్‌కు కేసీఆర్ అందుబాటులో లేరని, ఇది పార్టీలో అసంతృప్తిని పెంచుతోందని కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేఖ బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలను బహిర్గతం చేసింది. ఆమె విమర్శలు కేవలం వ్యక్తిగత అభిప్రాయాలు కాక, పార్టీ క్యాడర్, నాయకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ లేఖ లీక్ కావడం వెనుక “పార్టీలోని కొందరు రహస్య శత్రువులు” ఉన్నారని కవిత ఆరోపించడం బీఆర్ఎస్‌లో ఖండనలు, అనుమానాల సంస్కృతిని సూచిస్తుంది. ఈ ఘటన పార్టీలో నాయకత్వ సంక్షోభం, వారసత్వ రాజకీయాలపై చర్చను రేకెత్తించిందికేసీఆర్ రాజకీయ జీవితంలో మౌనం ఒక వ్యూహాత్మక ఆయుధంగా ఉంది. గతంలో ప్రభుత్వ వ్యవహారాల్లో సమస్యలు తలెత్తినప్పుడు, ఆయన మౌనంగా ఉండి, సమయం గడిచిన తర్వాత నిర్ణయం తీసుకుని, అందరూ దాన్ని అంగీకరించేలా చేశారు. అయితే, ప్రస్తుతం బీఆర్ఎస్‌లోని అంతర్గత సంక్షోభం, కవిత లేఖ వివాదంలో ఈ మౌనం పనిచేస్తుందా అన్నది ప్రశ్న. కేసీఆర్ ఈ విషయంలో బహిరంగంగా స్పందించలేదు, పార్టీ నాయకులైన కేటీఆర్, హరీశ్‌రావులను కూడా స్పందించవద్దని సూచించినట్లు తెలుస్తోంది. కవితను కలిసి మాట్లాడే విషయంలోనూ ఆయన తటపటాయిస్తున్నారని సమాచారం. కవిత విషయంలో కేసీఆర్ “వేచి చూద్దాం” వైఖరిని అవలంబిస్తే, అది పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. ఈ మౌనం బీఆర్ఎస్‌ను మరింత బలహీనపరచవచ్చని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కవిత లేఖలో బీజేపీపై కేసీఆర్ మృదు వైఖరిని విమర్శించడం, ఆమె ఢిల్లీ మద్యం కుంభకోణం

(మిగతా 2వ పేజీలో)



## జూన్ 2న తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

### ::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతోపాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగరేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కేటీఆర్ పిలుపు

పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని కోరిన కేటీఆర్...



## వన మహోత్సవం... సామాజిక ఉద్యమంగా నిర్వహించాలి

ఫారెస్టు తదితర శాఖలతో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ రివ్యూ

గత అనుభవాల ఆధారంగా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



# ఆ నలుగురికి మంత్రి పదవి ఫిక్స్!!

### ::: ఆశావహులకు అధిష్టానం బుజ్జగింపులు!

వాయిస్‌టుడే, హైదరాబాద్

తెలంగాణ అన్నీ అనుకున్నట్లుగా జరిగితే 10 రోజుల్లో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉన్నది. ప్రస్తుతం 4 స్థానాలను భర్తీ చేసి మిగతా రెండు పదవులను పెండింగ్‌లో పెట్టేందుకు అధిష్టానం మొగ్గుచూపినట్టు సమాచారం. సామాజిక సమీకరణల నేపథ్యంలో మంత్రి పదవులు ఇవ్వడం సాధ్యం కాని పలువురు ఆశావహులకు పార్టీ పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ మేరకు సదరు లీడర్లను పార్టీ పెద్దలు బుజ్జగిస్తున్నారు. ఒక వేళ ఆ లీడర్లు సంతృప్తి చెందక పేచీ పెడితే, విస్తరణ వాయిదా వేసి స్థానిక ఎన్నికల తర్వాత చేపట్టాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. ఏడాదిన్నర కాలంగా పలు కారణాల వల్ల

(మిగతా 2వ పేజీలో)



# సినిమా హాళ్ల బంద్‌పై కీలక ప్రకటన

### : పవన్ కళ్యాణ్ సంచలన ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి)

## సర్దార్ పటేల్ మాటలను నెహ్రూ ప్రభుత్వం పట్టించుకోలేదు: ప్రధాని మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంచలన విషయాలు వెల్లడించారు. పీఓకే తిరిగి స్వాధీనం చేసుకునే వరకు సైన్యాన్ని నిలువరించవద్దని పటేల్ ఎంత చెప్పినా, అప్పటి ప్రభుత్వం ఆయన మాటలు వినలేదు. దాంతో గత 75 సంవత్సరాలుగా ఉగ్రవాదుల రక్తపాతం కొనసాగుతోంది. పహల్గామ్‌లో జరిగింది కేవలం ఒక్క ఘటన మాత్రమే. భారత సైన్యం ప్రతిసారీ పాకిస్తాన్‌ను ఓడించింది. భారత్‌పై విజయం అసాధ్యమని పాకిస్తాన్ అర్థం చేసుకుంది. పాక్ ప్లాన్ చేసి మరీ దాడులకు పాల్పడుతోంది. అయితే నేరుగా యుద్ధం చేయకుండా వీలు చిక్కినప్పుడల్లా ఉగ్ర దాడులతో పాక్ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తుంది. అది వారి వ్యూహంలో భాగం. అని భారత సరిహద్దులో ఉగ్రవాద దాడులను ప్రధాని మోదీ ప్రస్తావించారు. కాగా, ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఓ నేపాల్ వ్యక్తి ఉన్నారు. ఉగ్రదాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్, పీఓకేలోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసి అంతా ధ్వంసం చేయడం తెలిసిందే. కేవలం ఉగ్రవాదులను భారత్ లక్ష్యంగా చేసుకుందని, పాక్ సైన్యం, పాక్ పౌరులకు ఏ హాని తలపెట్టలేదని కేంద్ర ప్రభుత్వం, త్రివిధ దళాలు స్పష్టం చేశాయి. అనంతరం పాక్ డ్రోన్ దాడులు, సరిహద్దుల్లో కాల్పులు జరపగా.. భారత బలగాలు వాటిని తిప్పికొట్టాయి. పాక్ లోని పలు నగరాల్లో ఎయిర్ బేస్ స్థావరాలపై దాడి చేసి విధ్వంసం సృష్టించి బుద్ధి చెప్పాయి.

## వ్యూహమా...వ్యూహాత్మకమా!

కేసులో ఆరు నెలలు తీహార్ జైలులో గడపడానికి బీజేపీని బాధ్యులను చేయడం గమనార్హం. ఆమె ఈ లేఖను పార్టీ క్యాడర్, ప్రజల ఫీడ్‌బ్యాక్‌గా వర్ణించినప్పటికీ, దీని లీక్ వెనుక పార్టీలోని కొందరు "రహస్య శత్రువులు" ఉన్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో కవితకు మద్దతుగా కొందరు ప్రచారం చేస్తుండగా, మరికొందరు ఆమెకు కేసీఆర్ కుమార్తెగా తప్ప సొంత గుర్తింపు లేదని, ఆమె సొంత పార్టీ పెడితే కార్పొరేటర్‌గా కూడా గెలవలేరని విమర్శిస్తున్నారు. కవిత లేఖ వెనుక ఆమె ఉద్దేశం పార్టీలో సంస్కరణలు తీసుకురావడమా లేక నాయకత్వంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడమా అన్నది స్పష్టంగా తెలియదు. ఆమె "కేసీఆర్ నాయకత్వమే బీఆర్ఎస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం" అని పేర్కొనడం ద్వారా తన విధేయతను చాటినప్పటికీ, లేఖ లీక్ వివాదం ఆమె రాజకీయ భవిష్యత్తుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. కొందరు ఆమె సొంత పార్టీ స్థాపించవచ్చని, మరికొందరు ఆమెపై పార్టీ నుండి సస్పెన్షన్ విధించే అవకాశం ఉందని ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ఇప్పటికే రాజకీయంగా బలహీనమైన స్థితిలో ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లలో డిపాజిట్ కోల్పోవడం ద్వారా పార్టీ గత వైభవాన్ని కోల్పోయింది. ఈ తరుణంలో కవిత లేఖ వివాదం పార్టీలోని అంతర్గత విభేదాలను మరింత బహిర్గతం చేసింది. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా సిద్ధం చేస్తున్నట్లు ఊహాగానాలు ఉన్నాయి. ఈ క్రమంలో కవిత సొంత పార్టీ పెడితే, అది బీఆర్ఎస్‌కు మరింత నష్టం కలిగించవచ్చు. ఆమె రాజకీయ ప్రభావం సీమితంగా ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ క్యాడర్‌లో ఆమెకు కొంత మద్దతు ఉంది. ఈ విభేదాలు పార్టీని మరింత బలహీనపరిచి, కాంగ్రెస్, బీజేపీలకు ప్రయోజనం చేకూర్చవచ్చు. కేసీఆర్‌కు కుటుంబం, పార్టీ మధ్య సమతుల్యత సాధించడం ఒక పెద్ద సవాలుగా మారింది. ఆయన మౌన వ్యూహం ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమైతే, బీఆర్ఎస్ మరింత పతనం దిశగా సాగవచ్చు

## ఆ నలుగురికి మంత్రి పదవి ఫిక్స్!!

కేబినెట్ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నది. రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్.. కేసీ వేణుగోపాల్‌తో అటు పార్టీ పదవులు, ఇటు కేబినెట్ విస్తరణపై చర్చలు జరిపారు. ఒకేసారి రెండు జాబితాలను ప్రకటించాలని భావిస్తున్నారు. మంత్రి పదవులు దక్కని వారికి పార్టీ పదవులు ఇచ్చి సంతృప్తి పరచాలని భావిస్తున్నట్టు తెలిసింది. అందుకు ఆశావహుల నుంచి వచ్చే అభిప్రాయాలను బట్టి విస్తరణ ఆధారపడి ఉంటుందని టాక్. అసంతృప్తి వ్యక్తమైతే స్థానిక ఎన్నికల తర్వాతే మంత్రి వర్గ విస్తరణ చేపట్టేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. లేదంటే అలకలు, అసంతృప్త నేతలు ఎన్నికల్లో సహాయ నిరాకరణ చేపడితే పార్టీ విజయానికి ఇబ్బందిగా మారే ప్రమాదం ఉంటుంది.

### ఆ నలుగురు ఫైనల్

కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. సామాజిక వర్గాల వారీగా మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యేల వివరాలను సేకరించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి పేరు దాదాపుగా ఖరారైంది. బీసీ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరి, మైనార్టీ నుంచి ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, ఎస్సీ నుంచి వివేక్ పేర్లను ఎంపిక చేశారని తెలుస్తున్నది. బీసీ సామాజిక వర్గం నుంచి మరొకరికి మంత్రి ఇవ్వాలని డిమాండ్ వస్తుండటంతో ఆ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యేల జాబితాను అధిష్టానం పరిశీలించినట్టు టాక్.

### కేసీ వేణుగోపాల్ బుజ్జగింపులు

రెడ్డి సామాజిక వర్గం నుంచి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం పోటీ పడుతుండటంతో వీరిలో ఒకరికి డిప్యూటీ స్పీకర్, మరొకరికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. కానీ, తనకు డిప్యూటీ స్పీకర్ పోస్టు వద్దని మల్‌రెడ్డి రంగారెడ్డి ఇప్పటికే తన అభిప్రాయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి చెప్పినట్లు టాక్. కానీ, మరోసారి ఆయన్ను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. అలాగే రాజగోపాల్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ స్వయంగా ఫోన్ చేసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఆఫర్ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. వీలైతే రాహుల్‌తోనూ మాట్లాడించే అవకాశం ఉన్నట్టు టాక్. ఒకవేళ రాజగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి తీసుకునేందుకు ఒప్పుకుంటే విస్తరణ త్వరగా పూర్తవుతుందని పార్టీ సీనియర్లు అభిప్రాయపడుతున్నారు.

### ఎస్టీలకు చీఫ్ విప్ లేదా డిప్యూటీ స్పీకర్.

మంత్రి వర్గంలో ఎస్టీ లంబాడాలకు ప్రాతినిధ్యం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ వర్గానికి మంత్రి పదవి దక్కడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న బాలు నాయక్‌కు కేబినెట్ హోదాతో సమానంగా ఉండే డిప్యూటీ స్పీకర్ లేదా చీఫ్ విప్ పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్‌లో జరిగే కేబినెట్ పునర్ వ్యవస్థీకరణలో లంబాడాలకు మాత్రం మంత్రి పదవి ఇస్తామనే హామీని ఏఐసీసీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

# నేను నిత్య విద్యార్థిని

ఒక దశదిశా నిర్దేశించే విధంగా ఉండబోతోంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో రాబోయే 22 ఏళ్లలో అంతకుమించి రెట్టింపు అభివృద్ధి జరగబోతోంది.

**2025 మహానాడు ఒక చరిత్ర తిరగరాయబోతోంది.**

మంత్రి లోకేష్ ఆరు శాసనాలతో ఒక బ్లూ ప్రింట్ విడుదల చేస్తారు. నేరస్థులు ఎక్కడున్నా వదిలిపెట్టే సమస్య లేదు. నదుల అనుసంధానం, పోలవరం పూర్తి చేసి జలహారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరిచ్చి తెలుగు ప్రజల రుణం తీర్చేలా తీర్మానం చేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు నాంది పలుకుతాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటివి చేసి ప్రపంచంలోనే లాజిస్టిక్ కాస్ట్ తగ్గేలా మన ఆలోచనలు ఉంటాయి. ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్ లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ తయారుచేస్తే మనం స్వర్ణాంధ్ర 2047 తెచ్చాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరి ఆదాయం రూ. 55 లక్షలు ఉండేలా కార్యక్రమం రూపకల్పన చేశాం. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలి. 2047 నాటికి జీరో పావర్టీ సాధించి దేశానికి ఒక దశదిశ నిర్దేశిస్తాం. ఆ తర్వాత పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం మన విధానం. రాబోయే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితినే కాదు మనం అనుకున్న విధానాలు అమలు చేసి వ్యవస్థనుగాడిలో పెట్టే బాధ్యత నాది. ప్రపంచంలోనే తెలుగు జాతి నెంబర్ వన్ గా చేసే బాధ్యత మనందరిదీ. చరిత్ర ఒకసారి చూస్తే కొన్ని కీలక అంశాలపై అందరికీ అవగాహన ఉండాలి. రాజకీయ అవినీతిని ప్రజలు పట్టించుకోరనేది అపోహ మాత్రమే. అవినీతిపై టీడీపీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుంది. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో అవినీతిపై రాజకీయ లేని పోరాటం చేసిన పార్టీ టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటం చేసింది టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో రాజా ఆఫ్ కరెప్షన్ అనే పేరుతో లక్షల కోట్ల అవినీతిపై టీడీపీ చేసిన పోరాటం నిజమని సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అదే మన విశ్వసనీయత. వాస్తవాలతో అవినీతిపై పోరాడిన పార్టీ టీడీపీ. హైదరాబాద్ లో ఔటర్ రింగ్ రోడ్డు, వ్యాన్ పిక్, హిందూ, లేపాక్షి భూములపై పోరాడాం. ఓబుళాపురం అక్రమ మైనింగ్ పై మనం చేసిన ఉద్యమం నాడు దేశంలోనే ఒక సంచలనం. ఓబుళాపురం అక్రమాలు నిజమని పదేళ్ల తర్వాత కోర్టులు గుర్తించి శిక్షలు వేశాయి. మన ప్రతి పోరాట ఫలితం నేడు కళ్లముందు కనపడుతోంది.

**విధ్వంస పాలకులను ప్రజలు తరిమికొట్టారు**

గతంలో ప్రభుత్వాలు చేసిన అవినీతి ఒక ఎత్తయితే వైసీపీ చేసిన అవినీతి ఒక ఎత్తు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాములు లెక్కబెడుతున్నాం. విచారణకు ఆదేశాలిచ్చాం. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతి పాలకులను ప్రజలు తరిమేశారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యత మనకిచ్చారు. ప్రజా సంపద దోచిన వారిని, గాడి తప్పిన నేతలను, అధికారులను ఉపేక్షించం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. మనం అధికారంలోకి వచ్చి ఏడాదయింది. ఏడాది క్రితం రాష్ట్రమంతటా సంక్షోభం. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాం. కేంద్ర సహకారంతో ఒక్కో ఇటుక పేర్చుతున్నాం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. 2024లో వైసీపీని ను చిత్తుచిత్తుగా ఓడించాక ఏపీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజల్లో అశాంతి పోయింది. ఎవరు ఏం చేస్తారో అనే అలజడి పోయింది. చీకటి తొలగి, భవిష్యత్ పై ఆశలు పెరిగాయి. ఓట్లేసి గెలిపించిన ప్రజల జీవితాలు బాగుచేస్తాం.

ప్రతి ఒక్కరికీ సంక్షేమం

రోడ్లు, మౌలిక సదుపాయాలు, వ్యాపారాలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగాలు, నోటిఫికేషన్లతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 64 లక్షల మందికి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఏటా రూ.33 వేల కోట్లు నేరుగా పేదల సేవలో మొదటి తారీఖున పేదలకు అదిస్తున్నాం. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. దీపం పథకంతో కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. ఉచిత ఇసుక, మత్స్యకారుల సేవలో ఆర్థిక సాయం, అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు పెంచాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. స్కూళ్లు తెరిచేలోగా తల్లికి వందనం అందిస్తాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేయడం, ఏపీలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సాహించడం చేస్తున్నాం. మిరప రైతులకు ఇబ్బంది వస్తే కేంద్రంతో మాట్లాడాం. కోకో రైతులకు ఇబ్బంది వస్తే సబ్సిడీ ఇచ్చాం. సీమలో మామిడి రైతులకు ఇబ్బంది వస్తే ఆదుకుంటున్నాం. పొగాకు రైతులను ఆదుకున్నాం.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. పారిశ్రామిక వేత్తలతో నమ్మకం కల్పించి పెట్టుబడులు తెస్తున్నాం. 11 నెలల్లో 6 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులు పెట్టి 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. దీనివల్ల రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 4 లక్షల 57 వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయి. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లుల పెండింగ్ ఉన్నాయి. టీడీపీ మీద కక్ష గట్టి నీరు చెట్టు, నరేగా వంటి పనులకు బిల్లులు ఇవ్వలేదు. ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్ ,మన మిత్ర తెచ్చాం. ఇదో గేమ్ ఛేంజర్.

**పెద్ద నోట్లు రద్దు చేయాలి**

నేను డిజిటల్ కరెన్సీ పెట్టమని ప్రధానికి రిపోర్ట్ ఇచ్చాను. దీని వల్ల అక్రమార్కులను తేలిగ్గా పట్టుకోవచ్చని చెప్పాను.

**ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలి.**

పెద్ద నోట్లు రద్దు చేస్తేనే దేశంలో అవినీతి పోతుంది.పార్టీకి డొనేషన్ ఇవ్వాలంటే నేరుగా ఫోన్ ద్వారా అకౌంట్ లోకి డబ్బు చెల్లించవచ్చు.

**సీమ ముఖచిత్రం మార్చింది టీడీపీనే**

అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. అమరావతి పూర్తి చేస్తాం. సాగునీరు ఇవ్వడం ద్వారా సీమ స్థితిగతులు మార్చాలని ఎన్టీఆరే మొదట సంకల్పం చేశారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలో ఫ్యాక్షనిజం అంతం చేశాము. తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రీనీవా, నగరి గాలేరు, ముచ్చుమర్రి పూర్తి చేసింది టీడీపీనే. సీమ ముఖచిత్రం మార్చిన పార్టీ టీడీపీనే. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ తెచ్చి 90 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ ఇచ్చింది టీడీపీనే. గత ఐదేళ్లలో ఒక్కపైసా కూడా ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టలేదు. 2014 – 19లో రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. హంద్రీనీవా వెడల్పు చేస్తున్నాం. ఈ ఏడాదే పూర్తి చేసి చివరి భూములకు నీరిస్తాం. పోలవరం-బనకచర్లకు శ్రీకారం చుట్టబోతున్నాం. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లుల పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 5 రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ప్రారంభిస్తున్నాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి , అనంతపురం కేంద్రాలుగా ప్రతి కుటుంబంలో ఎంట్రప్రెన్యూర్‌ను తయారుచేస్తాం. మండల పార్టీ అధ్యక్షులు, పార్లమెంటరీ నేతలు, క్లస్టర్ ఇన్ చార్జులు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సమర్థ నాయకత్వాన్ని తయారుచేసుకోవాలి. శక్తి పెంచుకోవాలి. మనది పొలిటికల్ గవర్నెన్స్. ప్రతి కార్యకర్త ఈ ప్రభుత్వంలో భాగస్వామి అయ్యి వారి ద్వారా పాలన జరిగినప్పుడు నిజమైన పొలిటికల్ గవర్నెన్స్ సాధ్యం. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలి. దానికి మహానాడు ఒక వేదిక కావాలి. మహానాడు ద్వారా ఒకటే చెబుతున్నాను. ఏపీని, తెలుగుజాతిని నెంబర్ వన్ చేసే వరకూ నిరంతరం పనిచేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు



### పహల్గాం మృతులు, వీర సైనికులకు నివాళి

మరోవైపు మహానాడుకు వచ్చిన టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఫోటోగ్యాలరీని తిలకించారు. రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే సభ ప్రారంభమైన తర్వాత పహల్గాం మృతులకు, వీరమరణం పొందిన సైనికులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అటు తెలుగుదేశం పార్టీలో మరణించిన వారికి కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## వన మహోత్సవం.. సామాజిక ఉద్యమంగా నిర్వహించాలి: మంత్రి కొండా

హైదరాబాద్ : 2025 సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్నది... ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీ కే శ్రీదేవి, ప్రియాంక వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అటవీ, ఇతర శాఖ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుండి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్న లక్ష్యంతో అధికారులు సిద్ధం చేసిన పీపీటీనీ మంత్రి సురేఖకి వీక్షించారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు.

## విద్యా సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్టాం: డొనాల్డ్ ట్రంప్

జారీ చేసింది. చదువుకోవడానికి అని అమెరికాకు వెళ్లి విద్యా సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'డ్రాపౌట్ అయినా, క్లాస్‌లకు గైర్హాజరైనా, విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా.. మీ విద్యార్థి వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హతను కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఈ నిబంధనలను కచ్చితంగా పాటించండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండి' అని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది.ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఏదో ఒక వంకతో విదేశీయులను వెనక్కి తిప్పి పంపుతున్నారు అమెరికా అధికారులు. ముందస్తు నోటీసు లేకుండా వీసాలను రద్దు చేస్తూ అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రభుత్వం తన అణచివేతను తీవ్రతరం చేసింది. పాలస్తీనా అనుకూల నిరసనల నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనల వరకూ.. ఇలా ఏదో ఒక కారణంతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ వారిని దేశం నుంచి బహిష్కరిస్తోంది.అమెరికాలో విద్యనభ్యసిస్తున్న 1,000 మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను ప్రభుత్వం ఇప్పటికే రద్దు చేసింది. సోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం మార్చి నుంచి హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతోపాటు దేశంలోని 160 కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన వెయ్యి మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలను అమెరికా అధికారులు రద్దు చేశారు. ఇలా వీసా రద్దైన వారిలో చాలామంది భారతీయులు ఉన్నారు. వీసాల రద్దు లేదా స్టూడెంట్ అండ్ ఎక్స్‌చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సెవీస్) రికార్డుల నుంచి తొలగింపునకు గురైన అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు 50 శాతం మంది భారతీయులేనని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్(ఏఐఎల్ఏ) వెల్లడించింది.

## సినిమా హాళ్ల బంద్‌పై కీలక ప్రకటన.. పవన్ కళ్యాణ్ సంచలన ఆదేశాలు

విజయవాడ, మే 27 : రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ – సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రివర్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమా హాళ్ల నిర్వహణ విషయం కావచ్చు%ౌ% ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణను పకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని%ౌ% ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు.టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్ లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు.

## జూన్ 2 న తెలంగాణ భవన్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జూన్ రెండవ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదన చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండా తోపాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు , మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతోపాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు , విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని కేటీఆర్ గుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు , మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని కేటీఆర్ స్పష్టం చేశారు.



## కరాటే వరల్డ్ రికార్డులు ఆపరేషన్ సిందూర్కు అంకితం

హైదరాబాద్: మే 27బీ(వాయిస్ టూ డే) కరాటేలో అతితక్కువ సమయంలో 121 ఆత్మరక్షణ మెలకువలను ప్రదర్శించి అక్కా చెల్లెళ్లు సాధించిన వరల్డ్ రికార్డులను ఆపరేషన్ సిందూరు అంకితం చేశారు. వరల్డ్ రికార్డులను సైనికులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటిస్తున్న అక్కా చెల్లెళ్లు అమృతారెడ్డి, ఘన సంతోష్రెడ్డి అక్కాచెల్లెళ్లు అమృతారెడ్డి, ఘన సంతోష్ రెడ్డి మాట్లాడుతూ అతితక్కువ సమయంలో సాధించిన ఈ ఫీట్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు, లిమ్స్ బుక్ ఆఫ్ రికార్డుల్లో నమోదైనట్లు తెలిపారు. ఈ రెండు వరల్డ్ రికార్డులతో పాటు గతంలో సాధించిన 9 వరల్డ్ రికార్డులను కూడా ఆపరేషన్ సిందూరు అంకితం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు గోపాల్ రెడ్డి, మాధవి, సోదరుడు అవిఘ్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో పాటు నియోజకవర్గంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకున్నారు.



## నేటి తరం యువతకు ఆదర్శం రమేష్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**కంటి చూపు లేకపోయినా డిగ్రీ ఉత్తీర్ణత... కంప్యూటర్ కోర్సులు పూర్తి..**

**దివ్యాంగుడి కోటాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లుతోపాటు..**
**పెన్షన్ అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

పటాన్చెరు : కంటి చూపు లేకపోయినా.. అనుకున్న లక్ష్యాన్ని సాధించడమే ధ్యేయంగా.. మొక్కవోని దీక్షతో గ్రాడ్యుయేషన్ తో పాటు మూడు కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసిన దివ్యాంగుడు రమేష్ జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన రమేష్ తొమ్మిదవ తరగతి చదివే సమయంలో కంటి చూపు కోల్పోయాడు. ఉన్నది చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యం నీరుగారిపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక రైల్వే ఉద్యోగి.. మైత్రి క్రికెట్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి రమేష్ పరిస్థితిని తెలుసుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో వెన్నంటి నిలిచారు. పదవ తరగతితో పాటు పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ చదివేల ప్రోత్సహించి.. ఉత్తీర్ణత అయ్యేలా సహకరించారు. రైల్వే డిపార్ట్మెంట్లోని అంద ఉద్యోగుల సహకారంతో వివిధ కంప్యూటర్ కోర్సులు పూర్తిచేసేలా కృషి చేశారు.

అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో.. దివ్యాంగుల కోటాలో. ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు.. ప్రభుత్వ పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు రమేష్. తన ఉన్నతికి వెన్నంటి నిలుస్తూ సంపూర్ణ సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో ఒక లక్ష్యం నిర్దేశించుకోవడం అంటే, మనం సాధించాలనుకున్నది ఏమిటో స్పష్టంగా తెలుసుకోవడమణి.. ఈ అంశంలో రమేష్ కంటి చూపు లేకపోయినా లక్ష్యాన్ని నిర్దేశించుకుని అకుంఠిత దీక్షతో పూర్తి చేశారని అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించేలా శిక్షణ ఇప్పించడంతోపాటు.. తాత్కాలికంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రమేష్ విజయంలో శిక్షకుడిగా సహకారమందించిన మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డిని అభినందించారు.

# ఎన్ సీసీ శిబిరాన్ని ప్రారంభించిన కల్నల్ రమేష్ సరియాల్

### క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని క్యాడెట్లకు సూచన



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : సంగారెడ్డిలోని 33 (తెలంగాణ) బెటాలియన్ ఎన్ సీసీ క్యాడెట్ల కోసం నిర్వహిస్తున్న సంయుక్త వార్షిక శిక్షణా శిబిరాన్ని (సీఏటీసీ–III) కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (రుద్రారం) ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ, దీని నిర్వహణ కోసం మంచి వసతులను కల్పించడమే గాక, అద్భుతమైన ఏర్పాట్లు చేసిన గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాడెట్లు కఠినమైన శిక్షణ పొందేందుకు, విలువైన జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి ఒక వేదికగా ఇటువంటి శిబిరాలు ఉపకరిస్తాయని కల్నల్ సరియాల్ చెప్పారు. అంకితభావం, క్రమశిక్షణ, స్నేహ స్ఫూర్తితో మెలగాలని క్యాడెట్లకు సూచించారు. వ్యక్తులుగా మాత్రమే కాకుండా, దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇదో మంచి అవకాశంగా అభివర్ణించారు. ప్రతి సవాలునూ స్వీకరించాలని, ప్రతి కార్యక్రమం నుంచి నేర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అభిలషించారు. దేశభక్తి, నిస్వార్థ సేవల ప్రాధాన్యాన్ని క్యాడెట్లకు కల్నల్ సరియాల్ వివరిస్తూ, సూచనలను శ్రద్ధగా పాటించాలని, బాధ్యతలను విస్మరించుకూడదన్నారు. నాయకత్వం, క్రమశిక్షణ వంటివి సేవ చేయడానికి ముందుకు రావడంతో ఆరంభమవుతాయని అన్నారు. శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన వివరించారు. డ్రిల్, శారీరక శిక్షణ (పీటీ), యోగా వంటి రోజువారీ కార్యక్రమాలతో పాటు ఆతిథ్య ఉపన్యాసాలు, సైద్ధాంతిక మాడ్యూళ్లను క్యాడెట్ల సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్టు చెప్పారు. క్యాడెట్లంతా ఒకరితో మరొకరు సంభాషించుకోవాలని, కొత్త స్నేహాలను నిర్మించుకోవాలని, సామూహిక జీవన అనుభవాన్ని గౌరవించాలంటూ కల్నల్ సరియాల్ ప్రోత్సహించారు. జీవితం అనేక సవాళ్లను మన ముందు ఉంచుతుందని, స్థితిస్థాపకత, పరిపక్వత, సమష్టి కృషితో వాటిని అధిగమించి విజయాన్ని సాధించాలని సూచించారు. ఈ పది రోజుల శిబిరంలో, తెలంగాణ వ్యాప్తంగా 600 మంది క్యాడెట్లు పాల్గొంటుండగా, వారిలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడానికి, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి, నిర్మాణాత్మక శిక్షణ, కార్యకలాపాల ద్వారా జీవితకాల విలువలను నిర్మించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని ఈ శిబిరం కల్పిస్తోంది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో సుబేదార్ మేజర్, అసోసియేట్ ఎన్ సీసీ ఆఫీసర్లు, తెలంగాణలోని ఎన్ సీసీ 9, 12, 32, 33వ బెటాలియన్ల క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ అపూర్వ సన్నివేశాన్ని కలకాలం గుర్తుంచుకునేలా గ్రూపు ఫోటోతో ఈ కార్యక్రమం ముగిసింది.



## అందూర్ మల్లికార్జున స్వామిలి జాతరలో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకుడు ఐలపూర్ మాణిక్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని అందూర్ గ్రామంలో శ్రీ కేతకి మల్లికార్జున స్వామి వార్షిక జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. గ్రామ ప్రజల అంకితభావంతో జరిగిన ఈ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బిఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సత్యనారాయణ, శివ శంకర్ , అజ్మత్ గారు, మహేష్ గారు, సతీష్ గారు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన లిఐలపూర్ మాణిక్ యాదవ్, ప్రజల ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు ఉత్సవాల ఏర్పాట్లలో చురుకుగా పాల్గొనడం విశేషం. వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. జాతర సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## పటాన్చెరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలిపిన మాదిరి ప్రిథ్వీరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీ ప్రభాకర్ ని బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ మర్యాదపూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ పటాన్చెరు నియోజకవర్గంలోని శాంతిభద్రతల పరిరక్షణలో డీఎస్పీ ప్రభాకర్ సేవలు మరింత విశిష్టంగా కొనసాగాలని ఆకాంక్షించారు. డిఎస్పీ ప్రభాకర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, ప్రజాసేవ మరియు శాంతిభద్రతలో ఆయనకు పూర్తి సహకారంతో ముందుకు నడిపేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):–రామంతపూర్ రామ్ రెడ్డి నగర్ లో రోడ్డుపై చెత్త వేస్తున్న ఓ మహిళను జిహెచ్ఎంసి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ మందలించి రోడ్డుపై చెత్త వేయకూడదని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు అతనిపై జిహెచ్ఎంసి సిబ్బందిపై దాడి చేయడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఇదే రోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో రాంరెడ్డి నగర్ కూడలి వద్ద రోడ్డుపై వేసిన చెత్తను శుభ్రం చేసిన తర్వాత,అక్కడే నివసించే మణెమ్మ అనే మహిళ తన ఇంట్లో ఉన్న చెత్త అంతా తీసుకుని వచ్చి అక్కడ రోడ్డుపైన వేయడానికి ప్రయత్నించగా,అక్కడ చెత్త వేయవద్దని,మీ ఇంటి వద్దకు వచ్చే ఆటోలోనే చెత్త వేయాలని సూచిస్తూ శుభ్రం చేసిన ఆ రోడ్డుపైన చెత్త వేస్తే పెనాల్టీ విధిస్తామని,ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పడంతో మణెమ్మ కోపగించుకొని ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసు తో, ఆమె అక్కడే చెత్త వేస్తానని వాగ్వాదానికి దిగింది. ఈ వాగ్వాదాన్ని అడ్డుకోబోయిన పారిశుధ్య సిబ్బందిపై, మణెమ్మ భర్త యాదగిరి, కొడుకు రాము,ఇతర కుటుంబ సభ్యులు ఒక్కసారిగా వచ్చి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ మొబైల్ ఫోన్ ధ్వంసం చేసి,పారిశుధ్య సిబ్బంది లక్ష్మి, జానకి,దేవి, సుజాత, జంగమ్మ,అశోక్ ల పైన మూకుమ్మడిగా దాడి చేసినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణెమ్మ,ఆమె కుటుంబ సభ్యుల పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

## జనాభా ప్రాతిపదికన మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్





కూకట్ పల్లిబీ మే 27(వాయిస్ టుడే) తెలంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తిగా వున్న మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో చోటు కల్పించకపోవడం విచారకరమని, కావున తక్షణమే మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు ఆది శ్రీనివాసరావు, దానం నాగేందర్ లకు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు పుంజాల దత్తుమూర్తి, ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కట్టెల సుభాష్, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.గతంలో అన్ని ప్రభుత్వాలు మున్నూరుకాపులకు మంత్రివర్గంలో చోటు కలిపించాయని, ఈసారి కూడా రేవంతరెడ్డి ప్రభుత్వం మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు ఆది శ్రీనివాసరావు, దానం నాగేందర్ లకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు కోరారు.

# భారత దేశ తొలి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ఆదర్శ నేత

**చిన్నారులకు చాచా అంటే ఆయనకు ప్రాణం.......**

**అందుకే ఆయన జన్మదినం రోజున బాలల దినోత్సవం జరుపుకుంటారు........**

**ఐక్యమత్యం కోసం పనిచేసిన ఆదర్శనేత.....**

**కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్ పల్లిబీ మే 27(వాయిస్ టుడే): దేశప్రజలు చాచా నెహ్రూ ఆదర్శ నాయకుడని ఆయన పాలనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 61 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర గ్రామంలో చాచా నెహ్రూ కీలకంగా పాల్గొన్నారని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో చాచా నెహ్రూను మహాత్మా గాంధీ భారత ప్రధానిగా ఎంపిక చేశారని కొనియాడారు. చాచా నెహ్రూ ను ఈ తరం రాజకీయ నేతలు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామ్రాజ్యవాద బాధితులుగా (భారతదేశం ఒక వలస రాజ్యం) మనం ఐకమత్యంగా ఉండాలని భావించి, చైనీయులు సోదరులు)అనే మాటలలో నెహ్రూ తన భావాన్ని వ్యక్తం చేశారనీ అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలమధ్య సోదర భావం, ఐకమత్యానికి ఆయన అంకితం అయ్యారు. నెహ్రూ స్వాభావికంగా ఒక సామ్యవాద దేశం మరొక సామ్యవాద దేశం పై పోరుసల్పదని భావించారన్నారు. ఏ సందర్భంలో నైనా భారతదేశం చొరబడలేని మంచు గోడలైన హిమాలయాల వెనుక సురక్షితమని భావించారు. చైనా ఉద్దేశాలు, సైనిక సామర్థ్యాల ముందు రెండూ కూడా తప్పని తేలాయి. చైనా ఆక్రమించుకున్న వివాదాస్పద ప్రాంతాల్లో వారిని ఎదుర్కోవాలనే ఆలోచనను – "వారిని (చైనీయులను ) బయటకు విసిరేయండి అనే జ్ఞప్తికి ఉంచుకోదగిన ప్రకటనలో సైన్యాన్ని ఆదేశించారు–చైనా ముందస్తు దాడిని ప్రారంభించిందన్నారు. పోరుగు దేశాలతో ఇవ్వాల్సిన మర్యాద ఇచ్చేవారు ఆ దేశం తోక ఆడిస్తే చూసి ఊరికనే వారు కాదని గుర్తు చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఫణీంద్ర కుమార్, అరవింద్ రెడ్డి, దేవ సహాయం, పొన్నం రజిత, యమునా, రామకృష్ణ రెడ్డి,గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూత బడిన బడులను తెరిపించాలి..

## విద్యారంగ సంక్షోభ పరిష్కారానికి ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టాలి...




సికింద్రాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల కొన్ని దశాబ్దాలుగా ప్రజల విశ్వాసం కోల్పోయి మూత బడుతున్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సంక్షోభ పరిష్కారానికి ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టి మూత బడిన బడులను తెరిపించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో కన్నెగంటి రవి, మైసా శ్రీనివాసులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్ లు హాజరై మాట్లాడారు. ఆత్మగౌరవంతో జీవించడానికీ అసమానతలు రూపుమాపడానికి విద్య అవసరమన్నారు. ప్రభుత్వ బడులు బలోపేతం కావాలనీ, వీటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలనీ కోరారు. సరళీకరణలో భాగంగా నేడు ప్రైవేటు బడులు వచ్చాయని విద్య అంగడి సరుకుగా మారిందన్నారు. ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చును పెట్టుబడిగా భావించొద్దని కోరారు. పూలే విద్య కోసం కృషి చేయాలని నేడు అందరూ పూలే గా మారాలనీ పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యకు తగినన్ని నిధులు కేటాయించాలనీ, విద్యలో అసమానతలు, ఉండకూడదు అందరికీ ఒకే విధమైన విద్యను అందించాలన్నారు. ప్రజలు గ్రామాల్లో ఉన్న బడిని కాపాడుకోవడానికి తగిన చొరవచూపకుండా ఉంటే భవిష్యత్తులో ప్రభుత్వ రంగంలో పాఠశాల విద్య కనుమరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు నమోదు తక్కువ కావడానికి కారణాలు, ప్రభుత్వ పాఠశాలలో పూర్తి వసతులు, ఉపాధ్యాయ ఖాళీలు,విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయింపు లపై స్పష్టమైన ఒక విధానం రూపొందించి పరిశీలించాలన్నారు. ముందుగా అధిక సంఖ్యలో విద్యార్థుల పాఠశాలను గుర్తించి వాటికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని మౌలిక వసతులు కల్పన బోధన, బోధ నేతల సిబ్బంది నియామకం జరపాలన్నారు. కేజీ నుండి 12వ తరగతి వరకు రాష్ట్రంలో ఉన్న ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్రంలో ప్రవేట్ విద్యను విద్యాసంస్థల దోపిడీ ఫీజుల దోపిడీ విపరీతంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదనలు ఉన్నారని అక్కడ పిల్లలకు విద్యాసామర్థ్యాలు అందించడంలో కూడా మెరుగైన పరిస్థితి లేదనీ నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. ప్రైవేటు విద్య ను నియంత్రించడానికి స్వయంప్రతిపత్తి గల కమిషన్ను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో 5895 పాఠశాలలో ఒకే టీచర్ ఉన్నారని విద్యాహక్కు చట్టం ప్రకారం కనీసం ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలన్నారు ఈ కార్యక్రమంలో టీ పి జేఏసీ, టి పి టి ఎఫ్, ఎస్టియు ,తల్లుల సంఘం, టిఎఫ్టియు, సిఆర్పిఎఫ్, టిఎస్ ఎంఎస్, గురుకుల ఉపాధ్యాయులు, ఇతర సంఘాల బాధ్యులు తోపాటు నాగయ్య, రవిచంద్ర, కొండల్రెడ్డి, వేణుగోపాల్, ఎడమ శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్, తిరుపతిరెడ్డి, రాంబాబు, యాదగిరి, పల్లె నాగరాజు, ఖలీల్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి....

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి...

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ...

సికింద్రాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు దాటినా, ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, స్వాతంత్ర సమరయోధులను గుర్తించినట్లుగానే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు చేసి డిమాండ్ చేసింది. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాపాత్ ధర్నా చౌక్ లో తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి చెరుకు సుధాకర్, గద్దర్ కుమారుడు సూర్యం, జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి లు హాజరై మాట్లాడారు. తెలంగాణ కోసం పోరాడిన వారి కుటుంబాలు సర్వం కోల్పోయి కేసుల భారం మోయలేక పోతున్నారని, అప్పులపాలై ఉపాధి అవకాశాలతో ఉద్యోగాలు లేక వృద్ధాప్యం కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని, వీరి సంక్షేమ గురించి పట్టించుకోవాలన్న సోయి మన పాలకులకు లేకుండా పోయిందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి తెలంగాణ ఉద్యమకారుల చేసిన త్యాగాలను గుర్తించి గౌరవంగా వారి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం తో పాటు నాలుగు గదుల ఇంటిని నిర్మించి ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు నెలకు 30000 గౌరవ వేతనాన్ని ప్రతినెల ఇవ్వాలని, మనదేశంలో అమరులైన 1200 మందితో కొందరికి సహాయం గత ప్రభుత్వం చేయగా మిగిలిన కుటుంబాల పది లక్షల నగదు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తొలి దశ ఉద్యమకారులకు కుటుంబాలకు కూడా ఆర్థిక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్మృతి వనం ను 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని, అమర్ల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, బత్తుల సోమయ్య, కృపాకర్, తుల్జా రెడ్డి, అన్వర్ పటేల్, పద్మ, మాధవి, ధనలక్ష్మి, యాదగిరి, మోహన్ బైరాగి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా....

### నెరవేరిన కాక కళలు...

### అటానమస్ గుర్తింపు హోదా రావడం శుభ పరిణామం...

### విద్యా సంస్థల చైర్మన్ వివేక్ వెంకటస్వామి....



సికింద్రాబాద్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి గుర్తింపు రావడం శుభపరిణామమని విద్యా సంస్థల చైర్మన్ వివేక్ వెంకటస్వామి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థలకు యూనివర్సిటీ గుర్తింపు రావాలని ఆ రోజుల్లోనే కాక వెంకటస్వామి ఆకాంక్షించారని ఆయన కలలు నెరవేరడం సంతోషకరంగా ఉందన్నారు. బాగ్ లింగంపల్లిలోని కాకా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ కాలేజీకి (యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్) అటానమస్ హోదా గుర్తింపు లభించడంతో మంగళవారం కళాశాల ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కరస్పాండెంట్ సరోజ వివేక్, సీఈవో లింబాద్రి లు హాజరై మాట్లాడారు. 1973లో కాక వెంకటస్వామి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలనే ఉద్దేశంతో ఇన్స్టిట్యూషన్ పెట్టారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు పేద విద్యార్థులకు చదువు అందించాలనే లక్ష్యంతో మొదలైన ఇనిస్టిట్యూట్ గుడ్ క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి ఫెసిలిటీస్ కల్పించామన్నారు. ఫ్యాకల్టీ మెంబర్స్ ఎఫర్ట్స్ తోనే గొప్ప విజయం సాధించామని, అంబేద్కర్ డిగ్రీ కాలేజ్ కి స్వయం ప్రతిపత్తి హోదా రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రతి పరీక్షల్లో ఇన్స్టిట్యూట్ నుండి రాష్ట్రస్థాయిలో టాప్ ర్యాంక్స్ రావడంలో ఫ్యాకల్టీ పాత్ర ఎంతో ఉందని తెలిపారు. అంబేద్కర్ కాలేజీలో చదివిన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఉండి గొప్పగా ఫీల్ అవుతున్నారని, క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడం మేనేజ్మెంట్ బాధ్యత అని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై ఫ్యాకల్టీ దృష్టి సారించాలని అప్పుడే విజయాలు వస్తాయన్నారు.

నాన్న ఇచ్చిన సూచన తోనే విద్యాసంస్థలను ప్రారంభించామని బెల్లంపల్లి ఎమ్మెల్యే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ వినోద్ తెలిపారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ కోసమే మా తపన శ్రమ ఉంటుందని చెప్పారు. ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని ఫోటి ప్రపంచంలో స్పెషల్ క్లాస్ లు స్టడీ మెటీరియల్ తో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామన్నారు. కాక ఆశించిన విధంగా బడుగు బలహీన వర్గాల కోసం డొనేషన్ ఫ్రీ క్యాంపస్ లో విద్యను అందించాలనే ఆలోచనతో ఇన్స్టిట్యూషన్ ప్రారంభమైందని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు అనేక విధాలుగా విద్య, క్రీడలు, సదుపాయాలు కల్పిస్తూ ఈరోజు వరకు అంచెలంచెలుగా ఎదుగుతూ ఇన్స్టిట్యూషన్ కొనసాగిస్తున్నామన్నారు. గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న తరుణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ కాలేజ్ కి స్వయం ప్రతిపత్తి హోదా రావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ రమణ కుమార్ తో పాటు ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్, అడ్మిన్ ఆఫీసర్, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్, 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

### తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ



సికింద్రాబాద్.: ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాల ని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ డిమాండ్ చేసింది. మంగళవారం ఇంద్ర పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో తెలంగాణ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఆటో ఆకలి కేకలు మహాసభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో జాక్ అధ్యక్షులు మంద రవికుమార్, ఎండి షఖీల్, గాజుల ముఖేష్ గౌడ్ లు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 25 మెదక్ జిల్లా నర్సాపూర్ నుండి ఆటో రథయాత్రను ప్రారంభించి మే 27 న హైదరాబాదు లోని ఇందిరాపార్క్ వరకు కొనసాగించి ఆటో ఆకలి కేకలు మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకానికి ప్రత్యామ్నాయంగా ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12000 రూపాయలను సంవత్సరానికి కాకుండా నెల నెలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. జీవనాధారమైన ఆటోకి ఇన్సూరెన్స్ 8000/- రూపాయలు చెల్లించాల్సి వస్తుందని, ధరణి 1000/- రూపాయలకి తగ్గించాలని, ఓలా ఉబర్ ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తూ ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బ తీస్తున్న టూవీలర్లను వెంటనే నిషేధించాలన్నారు. రైల్వే స్టేషన్ బస్టాండ్ ఏరియాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఆటోలకు పార్కింగ్ స్థలాలు అధికారికంగా కేటాయించాలి అన్నారు. 100 కోట్ల రూపాయలు ఆదాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తున్న ఆటో డ్రైవర్లకు 50 సంవత్సరాలు పైబడగానే వారి సేవలను గుర్తించి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి అన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలని అరికెట్టి వడ్డీ స్లాబ్ సిస్టం తొలగించాలని బ్యాంక్ సిస్టం అమలు చేయాలన్నారు. ఆటో లకు స్టేట్ పర్మిట్ ఇవ్వాలని అలాగే ఆటోమీటర్ల రేటు పెంచాలన్నారు. ఇల్లు లేని ప్రతి ఆటో డ్రైవర్ కు స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి వాలన్నారు. ఏడున్నర లక్షల మంది పైగా ఉన్న ఆటో కార్మిక రంగాన్ని అతిపెద్ద పరిశ్రమగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనాల సాయిలు, నీలవైన సాయి, శివకుమార్, కేశవ, ఎల్ల మురళీధర్ రెడ్డి, గోపు ఐలయ్య యాదవ్ లతో పాటు ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తాను ప్రజలుచే ఎన్నుకోబడ్డ కార్పొరేటర్‌ను... ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయం

### – రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– తాను ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధినని, తాను ప్రజల మనిషినని, తాను ప్రజా సమస్యల పరిష్కరించేందుకే, తాను అహర్నిశలు నిత్యం కృషిచేస్తున్నానని, తన డివిజన్లో ఏలాంటి సమస్యలున్నా, తమకు ఫోన్ ద్వారా తెలియజేస్తే తాను వెంటనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని రామంతాపూర్ 9వ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులు పేర్కొన్నారు. మంగళవారంరోజు ఉదయం 9వ డివిజన్ రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ను బాలకృష్ణ నగర్ కాలనీవాసులు కలిసి, పెండింగులో ఉన్న డ్రైనేజీ విషయాన్ని వివరించారు. అలాగే వారి కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. వారి కాలనీలో పెండింగ్లోఉన్న డ్రైనేజీ సమస్యతో పాటు పలు సమస్యలను కార్పొరేటర్ బండారు శ్రీవాణికి చెప్పడంతో అందుకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే పెండింగ్ వర్క్ లు ఏమి ఉన్నా వెంటనే కంప్లీట్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందుకుగాను బాలకృష్ణ నగర్ కాలనీవాసులు కలిసి కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఫతేనగర్ ఫ్లైఓవర్ పై జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, మే 27(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్ దగ్గరలోని ఫ్లైఓవర్ స్టెప్స్ఎక్కుతుంటే సోమవారం సాయంత్రం ఒకసారిగా కుప్ప కూలిపోయాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఘటనా స్థలాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం ఉదయం పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఈ విషయమై మాట్లాడారు. బాధితులకు చికిత్స కోసం తగిన సహాయం వెంటనే అందించవలసిందిగా సూచించారు. ఈ వంతెన నాణ్యత మరియు మెట్ల పునర్నిర్మాణం పైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి పనులు చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కుక్కల రమేష్, యూసఫ్ , బాకీ, అరుణ్, కిట్టు, హమీద్, ఎజాజ్, శ్రీను ,రాజ పటేల్, చంద్రశేఖర్ ,మధు, రమణ, భరత్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్‌లో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

### రూ. 4.30 లక్షల విలువగల కొకైన్, కుష్ గంజాయి స్వాధీనం

### డ్రగ్స్ అమ్మిన వాడినా, వాడిన చట్టరీత్యా నేరం

### అసిస్టెంట్ కమిషనర్ కిషన్

బాలానగర్ : మే 27(వాయిస్ టుడే) మేడ్చల్ మల్కాజ్గిరి జిలా బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో జరిగిన దాడుల్లో భాగంగా అక్రమంగా నిషేధిత మత్తు పదార్థాలను అమ్ముతున్న కరణ్ పరమార్ (32) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ కిషన్ వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అందిన సమాచారంతో ఎక్సైజ్ సూపర్డెంట్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుండి 19.36 గ్రాముల కొకైన్ తో పాటు 6.77 గ్రాముల కుష్ గంజాయి, 55 వేల రూపాయల నగదుతో పాటు ఐఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు కరణ్ పరమార్ గోవాకు చెందిన సంతోష్ జావిద్ నుండి కొరియర్ ద్వారా ఈ మత్తు పదార్థాలను తెప్పించుకుని నగరంలో విక్రయిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. ఇలాంటి వాటి పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమాచారం తెలిసినా ఎక్సైజ్ సిబ్బందికి తెలపాలని విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ అమ్మినా, వాడినా చట్టరీత్యా నేరమని వారు తెలిపారు. సీజ్ చేసిన వీటి విలువ మొత్తం రూ.4 లక్షల 30 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు.

# వాటర్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

సికింద్రాబాద్ : మేడిబావిలోని దేడ్ లాక్ బిల్డింగ్ వద్ద వాటర్ వర్క్స్ లైన్ పనులను జల మండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేడ్ లాక్ బిల్డింగ్ పరిసర ప్రాంతాలలో పాతబడిన నీటి పైపుల వల్ల కలుషిత నీరు రావడం, నీటి లీకేజీలు, తక్కువ ఒత్తిడితో సరఫరా వంటి సమస్యలు తలెత్తడంతో కొత్త గా వాటర్ వర్క్స్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని ఈ పనులను 6 లక్షలతో వ్యయంతో చేపడుతున్నట్లు తెలిపారు. కొత్తగా ఈ నూతన లైన్ వేయడం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్,నాయకులు శైలెందర్,కృష్ణ ముదిరాజ్,సాగర్, మహేష్,పరశురామ్, అనిత,జ్యోతి,లక్ష్మి, సుజాత,అరుణ,లలిత, ప్రవళిక,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.





## హైదరాబాదులో మరో మెగా స్పోర్ట్స్ ఈవెంట్

### నేటి నుండి జాతీయ సబ్ జూనియర్ రోయింగ్ ఛాంపియన్ షిప్...

### ఏర్పాట్లు పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి..

సికింద్రాబాద్: ఈరోజు నుండి 31 మే వరకు హుస్సేన్ సాగర్ లేక్ లో 26 వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్ షిప్ కు పోటీలు జరగనున్నాయి. మంగళవారం రోజు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ. మిథున్ రెడ్డి తో కలిసి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన క్రీడాకారులు టెక్నికల్ అఫీషియల్సుకు చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో లో చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడారు. మరిన్ని జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లకు హైదరాబాద్ వేదిక కాబోతోందని అన్నారు. తెలంగాణ జరూర్ ఆనా అన్న నినాదంతో టూరిజం ప్రమోషన్ కు కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ టూరిజాన్ని కూడా ప్రమోట్ చేసే చర్యల్లో భాగంగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తోందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో గత ఏడాది కాలంగా , రాష్ట్రంలో ఉన్న అన్ని క్రీడా మైదానాలు క్రీడాకారులతో కళ కళ లాడుతున్నాయని, క్రీడారంగంలో కొత్త జోష్ తో కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.పీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో రోయింగ్ క్రీడాభివృద్ధికి ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వివిధ క్రీడా సంఘాలు పలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ ను వేదికగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. అండర్– 13 అండర్– 15 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో జరిగే ఈ పోటీలలో 23 రాష్ట్రాల నుండి దాదాపు దాదాపు 350 మంది రోయర్లు ఇందులో పాల్గొనబోతున్నారనీ, ఈ పోటీలను మంత్రి కొండా సురేఖ ప్రారంభించనున్నారనీ తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు కూడా అత్యంత వైభవంగా దిగ్విజయంగా కొనసాగుతున్నాయని, గతంలో లోకన్నా రెట్టింపు సంఖ్యలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ఉచిత యోగ జుంబా డ్యాన్స్ ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు మైదానానికి వచ్చి ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత రోయింగ్ కోచ్ ఇస్మాయిల్, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్,అడ్మినిస్ట్రేటర్ ఎన్ కె గోకుల్, అసోసియేషన్ కార్యదర్శి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ వ్యవస్థలో అజ్ఞాని కేటీఆర్....

### ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్



సికింద్రాబాద్: తెలంగాణ రాజకీయ వ్యవస్థలో కేటీఆర్ ఒక అజ్ఞాని అని ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. తెలంగాణలో కేటీఆర్ శకుని పాత్ర పోషిస్తున్నాడని విమర్శించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గురించి పది నిమిషాలు ఆలోచిస్తే ఆ పార్టీలో ఆ నలుగురు తప్ప ఎవ్వరు ఉండరని, అనుకుంటే మాత్రం ఊహించిన దాని కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 10 సంవత్సరాల పాలనలో కొరివి దయ్యం లాగా పీల్చుకొని మీరు కాదా అని ప్రశ్నించారు. కెసిఆర్ చేసిన అరాచకాలు తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని రేవంత్ రెడ్డి తెలంగాణను స్వర్ణ యుగం లాగా పాలిస్తున్నాడని కొనియాడారు.



## మృతదేహాల సామూహిక దహనం అప్రజాస్వామ్యం: ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

సికింద్రాబాద్: ఎన్కౌంటర్లు లన్ని ప్రభుత్వ హత్యలేనని మృతదేహాల సామూహిక దాహనం అప్రజాస్వామ్యమని ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ చట్టాలను పట్టించుకోకుండా రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు మరింత విషపూరితమవుతుందని మండిపడ్డారు. రాజ్యాంగం చట్టాలను ప్రజాస్వామ్యాన్ని మరింత నిర్వీర్యం చేస్తూ ప్రజల అభీష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. చంపడమే ఒక నేరమైతే ఆ మృతదేహాలను కుటుంబీకులకు ఇవ్వకపోవడం పైగా ప్రభుత్వమే దహనం చేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల నుంచి మృతదేహాలను తెప్పించడంలో చూపుతున్న చొరవ శవాలుగా మారిన మావోయిస్టుల పట్ల ఎందుకు ప్రదర్శించడం లేదని ప్రశ్నించారు. చతీష్గడ్ ప్రభుత్వం దాహనం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, దహనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాల పాశవిక వైఖరిని వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా మావోయిస్టు పార్టీతో చర్చలు జరిపి ఆపరేషన్ కంగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. ఈ సమావేశంలో గోవర్ధన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



సికింద్రాబాద్: కామన్వెల్త్ పార్లమెంట్ లండన్ సహకారంతో Fiji దేశంలో మే 19 నుండి 21 వరకు జరిగిన ఏషియా స్పెసిఫిక్ రీజినల్ కాన్ఫరెన్స్ లో జరిగిన అత్యున్నత సమావేశంలో భారత ప్రతినిధిగా పాల్గొని, ఆస్ట్రేలియా దేశంలో సిడ్నీలో జరిగిన ఎన్ఆర్ఐ సమావేశంలో ప్రసంగించి, భారతదేశానికి తిరిగి వచ్చిన డాక్టర్ లక్ష్మణ్ ను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిజెపి అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు పి సాయి కృష్ణ యాదవ్, రొయ్యూరు శేష సాయి హైదరాబాదులో ని రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్ కలిసి అభినందనలు తెలియజేశారు.

## బడిపంతులు దీక్షతో కదిలిన యంత్రాంగం.....

### అడ్డుగా ఉన్న గోడ కూల్చివేత



సికింద్రాబాద్ : పాఠశాల దారికి అడ్డంగా నిర్మించిన అక్రమ ప్రహరీ గోడను కూల్చివేయాలని సంవత్సర కాలంగా అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా కదలని ప్రభుత్వ యంత్రాంగం ఒక్క బడిపంతులు చేపట్టిన దీక్ష తో 24 గంటల్లో స్పందించిన మున్సిపల్ అధికారులు, హైడ్రా అధికారులు. ఒకటిగా కలిసి వచ్చి చిలకలగూడ దూద్ బావి ప్రభుత్వ పాఠశాలకు అడ్డంగా అక్రమంగా నిర్మించిన గోడని కూల్చి ప్రభుత్వ పాఠశాలకు దారిని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్పందన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### విద్యార్థుల భవిష్యత్ బాగుండాలన్న సదుద్దేశంతోనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న : ప్రధానోపాధ్యాయులు

చిలకలగూడ దూద్ బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దారి లేకపోవడంతో గత కొంతకాలంగా విద్యార్థులు పడుతున్న బాధను కళ్ళారా చూశాననీ, సదరు సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని ఉద్దేశంతో పలుమార్లు సంబంధిత విభాగం అధికారులు, ఉన్నతాధికారులు, పాలకుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి నా వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యార్థుల అవస్థలను, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శాంతియుత దీక్షతో సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే నిర్ణయాన్ని తీసుకున్నానని ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.



## దంచికొట్టిన వాన

హైదరాబాద్: రాజధానిలో వర్షం దంచికొట్టింది. పటాన్‌చెరు ఆర్.సి.పురంలో రాత్రి 10 వరకు అత్యధికంగా 8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. రోడ్డుపై నిలిపిన తోపుడుబండ్లు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. కుత్బుల్లాపూర్ సూరారం కాలనీ లాస్ట్ బస్టాప్ ప్రాంతంలో ఓ పురాతన ఇంట్లోకి వరద అధికంగా రావడంతో గాఢ నిద్రలో ఉన్న డ్రైవర్ పద్మారావు (40) నీట మునిగి మృతిచెందాడు. తల్లి కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. బుధవారం భారీ వర్షం కురవనున్నట్టు వాతావరణశాఖ అంచనా వేసింది. యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన బల్దియా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సహాయం కోసం కంట్రోల్‌రూం 040–2111 1111ను సంప్రదించాలని కోరారు.

## 16 ఏళ్ల వయసు.. ఏడు శిఖరాల అధిరోహణ



కంటోన్మెంట్ : ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఏడు ఎత్తైన శిఖరాలను చిన్న వయసులోనే అధిరోహించి రికార్డు సృష్టించాడు పడకండి విశ్వనాథ్ కార్తికేయ్. న్యూబోయిన్‌పల్లిలోని సెయింట్ పీటర్స్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన విశ్వనాథ్ కార్తికేయ్ గతంలో ఆస్ట్రేలియాలోని మౌంట్ కాసియజ్కో, అంటార్కిటికాలోని మౌంట్ విన్సన్, యూరప్‌లోని మౌంట్ ఎల్‌బ్రస్, ఆఫ్రికాలోని ఖిలిమంజారో, ఉత్తర అమెరికాలోని డెనాలి, దక్షిణ అమెరికాలోని అకాంసాగువాలను అధిరోహించాడు. తాజాగా ఆసియా ఖండంలోని మౌంట్ ఎవరెస్టును అధిరోహించి 16 ఏళ్ల వయసులోనే ఏడు ఎత్తైన శిఖరాలను అధిరోహించి భారతదేశం తొలి, ప్రపంచంలో రెండో పిన్న వయస్కుడిగా విశ్వనాథ్ కార్తికేయ్ రికార్డు సృష్టించాడని అతని తల్లి లక్ష్మి తెలిపారు.

## కుటుంబ కలహాలు.. భర్తను చంపిన భార్య



వనస్థలిపురం: కుటుంబకలహాల నేపథ్యంలో దంపతుల మధ్య గొడవ భర్త మృతికి దారి తీసింది. తాగిన మైకంలో ఉన్న భర్తను భార్య నెట్టేసి గొంతు నులిమి హత్య చేసింది. వనస్థలిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా నారాయణపురం రాయలపల్లి గ్రామం సమీపంలోని సభావత్ తండాకు చెందిన సభావత్ కిషన్(40)కి గతంలో పెళ్లి జరిగి భార్య చనిపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండకు చెందిన శిరీషను 2015లో రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి మహేష్‌కుమార్, సాయిసందీప్ ఇద్దరు కుమారులు. శిరీషకు కూడా ఇది రెండో పెళ్లి. ఏడాది కాలంగా భార్యాభర్తలకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. రెండు నెలల క్రితం శిరీష వనస్థలిపురంలోని హిల్‌కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటోంది. భర్త సోమవారం రాత్రి ఆ ఇంటికి వెళ్లగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆమెపై చేయి చేసుకున్నాడు. దీంతో ఆమె భర్తను నెట్టడంతో గోడకు తగిలి కిందపడిపోవడంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం అందడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించగా మృతుడిని గొంతు నులిమి హత్య చేసినట్లు ప్రాథమికంగా రిపోర్టు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. శిరీషను అదుపులోకి తీసుకుని విచారించగా తాను నెట్టితే కిందపడి చనిపోయినట్లు నేరాన్ని అంగీకరించింది. ఆమెపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, హత్య కేసులు నమోదు చేసినట్లు ఏసీపీ కాశీరెడ్డి తెలిపారు. గొడవ సమయంలో ఆమెతో పాటు ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కిషన్ మొదటి భార్య కూతురు బిందు తనతండ్రిని చున్నీతో హత్య చేశారని ఫిర్యాదులో పేర్కొంది.

## మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం

జవహర్‌నగర్: మానసిక స్థితి సరిగాలేని యువతిపై ఓ మైనరు, అతడి తండ్రి అత్యాచారానికి పాల్పడిన దారుణమిది. బాధిత యువతి గర్భం దాల్చడంతో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జవహర్‌నగర్ పోలీసుల వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లో మానసికస్థితి సరిగా లేని యువతి (23) తన తల్లితో కలిసిఉంటోంది. స్థానికంగా ఉంటున్న ఓ వ్యక్తి, అతడి కుమారుడు ఆ యువతిపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఆమె తనపై జరిగిన దాడిని చెప్పలేకపోవడంతో ఎవరూ గుర్తించలేదు. ఇటీవల ఆమె అనారోగ్యంతో బాధపడుతుండగా తల్లి ఆసుపత్రికి తీసుకెళ్లగా నాలుగునెలల గర్భవతి అని వైద్యులు చెప్పారు. అదే ప్రాంతానికి చెందిన తండ్రీ కొడుకులపై బాధితురాలి తల్లి అనుమానం వ్యక్తంచేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రారంభానికి సిద్ధమైన శిల్పా లేఅవుట్-2 పైవంతెన



హైదరాబాద్: గచ్చిబౌలి బాహ్య వలయ రహదారి(ఓఆర్ఆర్) కూడలి ట్రాఫిక్ కష్టాలు తీరబోతున్నాయి. చౌరస్తా నుంచి అన్ని వైపులకు రయ్ రయ్ అంటూ దూసుకెళ్లొచ్చు. జూన్ 2, లేదా తర్వాతి రెండు, మూడు రోజుల్లో శిల్పా లేఅవుట్–2 పైవంతెనను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, ఇంజినీర్లు పైవంతెనను ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే ఈ కూడలిలో శిల్పాలేఅవుట్–1 పైవంతెన అందుబాటులోకి వచ్చింది. దానిపై వాహనదారులు ఐకియా కూడలి నుంచి నేరుగా రింగు రోడ్డుకు, రింగు రోడ్డుపై నుంచి బయోడైవర్సిటీ కూడలికి 2 నిమిషాల్లో చేరుకోగలుగుతున్నారు. ఇప్పుడు శిల్పాలేఅవుట్–2 పైవంతెన అందుబాటులోకి వస్తే.. ఓఆర్ఆర్ నుంచి బొటానికల్ గార్డెన్ రోడ్డుకు, అక్కడి నుంచి ఓఆర్ఆర్‌కు రెండు నిమిషాల్లో చేరుకోగలరు.

ప్రత్యేకత: గచ్చిబౌలి కూడలిలో ఇది మూడో అంతస్తులో నిర్మాణమైన పైవంతెన, రోడ్డు నుంచి దాదాపు 20మీటర్ల పైన ఉంటుంది.

ఎవరికి ఉపయోగం: ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ వెళ్లే వారికి, ఆయా ప్రాంతాల నుంచి ఓఆర్ఆర్ వెళ్లే వారికి కూడలి వద్ద నిలిచే అవసరం ఉండదు. రోజూ 30వేల వాహనాలు ఈ పైవంతెన వల్ల ప్రయోజనం పొందనున్నట్టు అంచనా. 37వ నిర్మాణం: గత సర్కారు రూ.25వేల కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 42 పనులు మొదలవగా, అందులో 36 ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఇది 37వ నిర్మాణం.

# అడ్మిషన్లు పెరిగేలా అంకితభావంతో పనిచేయాలి

**ప్రజలకు ప్రభుత్వ టీచర్లు దగ్గర కావాలి**

**సర్కార్ బడులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి**

**బెస్ట్ ప్రాక్టీస్ కార్యకలాపాల పర్యవేక్షణ అవసరం**

**శిక్షణ లక్ష్యాలను సాధించాలి**

**బిసి టీచర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తితో వాయిస్ టుడే చిట్ చాట్..**



**(హనుమకొండ, వాయిస్ టుడే)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు విడుతలవారీగా కొనసాగుతున్నాయి. బోధన అభ్యసన ప్రక్రియలను మెరుగుపరుచుకోవడం.. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన పద్ధతులను మార్చుకోవడం.. బోధన అభ్యసన ప్రక్రియలో టెక్నాలజీని వినియోగించుకోవడం.. అడ్మిషన్ల సంఖ్య పెంచడం వంటి పలు అంశాలతో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో 31 ఏళ్ల నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తూ పలు పాఠశాలల అభివృద్ధి కోసం శ్రమించి పలు పాఠశాలలో అడ్మిషన్ సంఖ్య పెరిగేలా కృషి చేసిన బీసీ టీచర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) ఉపాధ్యాయుడైన పెరుమాండ్ల సాంబమూర్తి. (పిఎస్ఎం) తో వాయిస్ టుడే దినపత్రిక ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ..

**వాయిస్ టుడే ప్రతినిధి: నానాటికి తగ్గుతున్న విద్యా స్థాయి ప్రమాణాల పెంపుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది?**

పిఎస్ఎం: విద్యా ప్రమాణాల స్థాయిలు నానాటికి తగ్గిపోతున్నాయని ప్రధానంగా సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య తక్కువవుతుందని పేర్కొంటూ ప్రభుత్వం నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ నివారణ చర్యలో భాగంగానే శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వేసవికాలంలో ఈ శిక్షణ కార్యక్రమంతో పాటు ప్రతి శుక్రవారం పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని.. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ క్లాసులను నిర్వహించి వారిని ఉత్తీర్ణులయేలా ప్రిపేర్ చేయాలని.. జూన్ 6వ తేదీ నుండి బడిబాట నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

**వాయిస్ టుడే ప్రతినిధి: అడ్మిషన్లు పెరగడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏవి..?**

పిఎస్ఎం: ప్రధానంగా సర్కార్ బడుల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచడం సమస్యగా మారింది. ఈ అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ప్రభుత్వ రకరకాల చర్యలు తీసుకుంటుంది. గత ఏడాదితో పోలిస్తే ఏడాది హై స్కూల్ విద్యార్థులతో పాటు ప్రైమరీ విద్యార్థులకు కూడా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. జూన్ 12వ తేదీ పాఠశాలల పునఃప్రారంభమైన నాటికి యూనిఫామ్ కూడా అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**వాయిస్ టుడే ప్రతినిధి: బెస్ట్ ప్రాక్టీస్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు పెరుగుతాయా?**

పిఎస్ఎం: రాష్ట్రంలో ప్రభుత్వ బడులలో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి స్ఫూర్తిదాయకమైన చర్యలు తీసుకున్న ఉపాధ్యాయుల వివరాలను సేకరిస్తుంది. బెస్ట్ ప్రాక్టీస్ కింద ఉపాధ్యాయులు చేపట్టిన కార్యక్రమాల వివరాలతో దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ బెస్ట్ ప్రాక్టీస్ ప్రచారం మాధ్యమాల ద్వారా, రాష్ట్రస్థాయి సదస్సు ద్వారా ఇతర ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి వారి ద్వారా బడుల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుంది.

**వాయిస్ టుడే ప్రతినిధి: ప్రజలకు టీచర్లకు మధ్య దూరం పెరిగింది కదా.. పేరెంట్స్ లో నమ్మకాన్ని ఎలా పెంపొందిస్తారు?**

పిఎస్ఎం: ప్రభుత్వ పాఠశాలలు ప్రజల నుంచి దూరం కావడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు ఉండవనే నమ్మకం పెరగడంతో.. సర్కారు బడులకు అతి సమీపంలో ఎడాపెడా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి ఇవ్వడం వంటి వాటితో నానాటికి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రస్తుతం విద్యాశాఖ ఉన్నతాధికారులు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి టీచర్లకు శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం ప్రజలను టీచర్ల మధ్య దూరం తగ్గాలంటే విద్య శాఖ ఉన్నతాధికారులు, పర్యవేక్షణ అధికారులు, టీచర్లు అంకితభావంతో పని పనిచేసినప్పుడు మాత్రమే సర్కార్ బడులపై నమ్మకం పెరిగే అవకాశం ఉంది.

**వాయిస్ టుడే ప్రతినిధి: బెస్ట్ ప్రాక్టీస్ సంబంధించి మీ అనుభవపూర్వకమైన సూచనలు ఇస్తారా?**

1. టెక్నాలజీని వినియోగించుకోవడం, విద్యా సంవత్సరంలో జరిగే కార్యక్రమాలన్నింటినీ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ఫేస్ బుక్, యూట్యూబ్ చానల్స్, వాట్సప్ ల ద్వారా ఎప్పటికప్పుడు బాహ్య ప్రపంచానికి తెలపడం..
2. ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టడం, ప్రీ ప్రైమరీ నుంచే ప్రభుత్వ బడులు అడ్మిషన్లు కల్పించడం, ఫలితంగా ప్రైమరీ హై స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. ఉదాహరణకు హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాసిత్ నగర్, వరంగల్ నగరంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల శంభునిపేట.
3. హై స్కూల్ కాంప్లెక్స్ లో ఉన్న ప్రైమరీ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశాల నిర్వహణ ఫలితంగా ఆ ప్రైమరీ పాఠశాల నుంచి హై స్కూల్ కు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఆగిపోతారు.
4. ప్రైమరీ పాఠశాల విద్యార్థులతో హై స్కూల్ ఉపాధ్యాయులు ఫ్రెండ్షిప్ చేయడం, పుట్టినరోజులకు ప్రత్యేక బహుమతులు అందించడం, సైన్స్ ఫెయిర్ లాంటి తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించడం.
5. పూర్వ విద్యార్థులతో సత్సంబంధాలను కొనసాగించడం, పూర్వ విద్యార్థుల సోదరీ సోదరీమణులు, బంధువుల పిల్లలను వారు చదువుకున్న పాఠశాలకు పంపించే అవకాశాలుంటాయి.
6. తల్లిదండ్రుల సమావేశాలను ఏర్పాటు చేసి ఆ సమావేశంలో బడికి సంబంధించిన వారి వారి పిల్లలు ప్రదర్శించిన ప్రతిభ పాటవాలను ఐఎఫ్బి ప్యానల్ ఆధారంగా వీడియోల రూపంలో తిలకించేలా చూపడం, తల్లిదండ్రుల మౌత్ ప్రచారం కూడా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదం చేస్తుంది.
7. దాతల సహాయంతో విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందించడం. వనరులను సమకూర్చడం.
8. పాఠశాలలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి కృషిచేసి తల్లిదండ్రుల్లో బడిపట్ల నమ్మకాన్ని పెంచడం. ఉదాహరణకు కాజీపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర, వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేట కు ప్రహరీ గోడతో పాటు గేట్ల ఏర్పాటు, హనుమకొండలోని ప్రభుత్వ పాఠశాల బాసిత్ నగర్, శంభునిపేట ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో వరద నీరు నిలవకుండా మొరం నింపే పనులు చేపట్టడం.
9. తల్లిదండ్రులతో సత్సంబంధాల కొనసాగింపు.. పరీక్షల సమయంలో ఉదయం 5, రాత్రి 10 గంటలకు పేరెంట్స్ కు ఫోన్ చేసి మాట్లాడడం.
10. టెన్త్ పూర్తయిన వారికి ఉన్నత విద్య, ఉద్యోగాన్వేషణలో సహాయాకారిగా ఉండడం.

## దర్శవాలి గుట్టపై అక్రమ నిర్మాణాల కూల్చివేత!

## 144 సెక్షన్ అమలు

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా మే27: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దర్శన్ గుట్ట పైన అక్రమ కట్టడాలు జరుగుతున్నందున ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు ఆక్రమించినందున వాటిని పర్యవేక్షించడానికి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సింగార గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అక్కడికి వెళ్ళగా వారిని అడ్డుకొని అక్కడ ఉన్నటువంటి మాజీ సర్పంచ్ మల్లేశం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో అసభ్య పదజాలం వాడుతూ తిట్టడం జరిగింది అలాంటి వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కొనరావుపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది,అలాంటి వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోనరావుపేట మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ గారు మరియు బీజేపీ డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గోట్టే రామచంద్రం మరియూ బీజేపీ నాయకులు జింక్ వెంకట్, మోతుకు మోహన్,బైరగోని సురేష్ గౌడ్,, చింతల పరుశురాం, దండు శంకర్, కృష్ణ స్వామి,బైరగోని శ్రీను, బర్కాం రమేష్,జితేందర్ రెడ్డి,యశోద రాజు, మరియు పొన్నం మహేష్,నాగుల మల్లేశం, అఖిల్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో యువకుడి మృతి

**రుద్రవరం గ్రామంలో విషాదఛాయలు**



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ (26) అనే యువ గొల్లకాపారి మంగళవారం చోటు చేసుకున్న పిడుగుపాటు ఘటనలో దుర్మరణం చెందాడు. ఈ ఘటన ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో జరిగింది. లక్ష్మణ్ తలపైన పిడుగుపాటు జరిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. స్థానికులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## వెలుగులోకి వచ్చిన 'విప్స్ గ్రూప్స్' మోసం

**3శాతం వడ్డీ ఆశతో 3కోట్ల 70లక్షలు ఇన్వెస్ట్ చేసిన 70మంది**

**కొద్దిరోజులు మాత్రమే 3శాతం వడ్డీ చెల్లించి చేతులు ఎత్తేసిన 'విప్స్'**

**కొద్దిరోజుల క్రితం వరంగల్ సీపీ ని ఆశ్రయించిన భాధితులు**

**సీపీ ఆదేశాలతో విప్స్ కాజీపేట బ్రాంచ్ మేనేజర్, డైరెక్టర్ పై కేసు నమోదు.. అరెస్ట్..**






కాజీపేట, వాయిస్ టుడే: అధిక వడ్డీ వస్తుందన్న ఆశతో సుమారు 70మంది అత్యధికంగా డబ్బులు ఇన్వెస్ట్ చేసి మోసపోయిన ఘటన హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణంలో జరిగింది. కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మల్టీ లెవెల్ మార్కెటింగ్ కు చెందిన విప్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అన్ లైన్ ట్రేడింగ్ సంస్థ 2022 లో కాజీపేట లోని ఎస్ఎస్ఎస్ (SSS) కాంప్లెక్స్ లో పట్టణానికి చెందిన మండల కనకరాజు ఆధ్వర్యంలో స్థాపించబడింది. ఈ కంపెనీలో డబ్బులు ఇన్వెస్ట్ చేస్తే ప్రతీ నెల 3శాతం వడ్డీ వస్తుందని, అంతేకాకుండా మీకు అవసరం ఉన్నప్పుడు మీ అసలు సొమ్మును కూడా మీరు రిటర్న్ తీసుకోవచ్చని విప్స్ సంస్థ సీఈవో వినోద్ కుట్టే, కాజీపేట బ్రాంచ్ మేనేజర్ మండల కనకరాజు, సంస్థ డైరెక్టర్ లు మెరుగు దీక్షిత్, బాలకృష్ణ, కేఎల్ఎన్ రావు, గుమ్ముల సత్యనారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, సంతోష్ పురాని నమ్మించడంతో కాజీపేట పట్టణం చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు 70 మంది భాధితులు 3కోట్ల 70లక్షల రూపాయలు విప్స్ సంస్థలో ఇన్వెస్ట్ చేశారు. విప్స్ సంస్థ 70 మంది భాధితులకు సుమారు ఆరు నెలల పాటు ప్రతీ నెల 3శాతం వడ్డీ చెల్లించింది. దీంతో విప్స్ సంస్థను తమ కుటుంబ సంస్థగా నమ్మిన భాధితుల ఆశలు అంతలోనే ఆవిరయ్యాయి. ఆరునెలల అనంతరం ప్రతీ నెల వడ్డీ రాకపోవడంతో భాధితులు బ్రాంచ్ మేనేజర్ మండల కనకరాజు ను నిలదీశారు. దీంతో బ్రాంచ్ మేనేజర్ మండల కనకరాజు వచ్చే నెల వస్తుందని.. ఇలా కాలం గడిపాడు. చివరకు భాధితులు కనకరాజును గట్టిగా నిలదీయడంతో విప్స్ సంస్థ సీఈవో వినోద్ కుట్టే మరియు అతని కుటుంబ సభ్యులపై ఈడీ రైడ్స్ అయ్యాయని, సంస్థ ఇప్పుడు డబ్బులు చెల్లించే పరిస్థితిలో లేదని కుండబద్దలు కొట్టాడు. అయినప్పటికి మీ డబ్బులు ఎక్కడికి పోవని భాధితులను కనకరాజు నమ్మ పలికి రాత్రికి రాత్రే సంస్థ బోర్డును తిప్పేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. కొద్ది నెలలుగా ఎదురుచూసిన ఫలితం లేకపోవడంతో బాధితులు వరంగల్ పోలీస్ కమిషనర్ ను కలిసి జరిగిన విషయం వివరించి విప్ సంస్థ కాజీపేట బ్రాంచ్ మేనేజర్ మండల కనకరాజు, డైరెక్టర్ మెరుగు దీక్షిత్ మరి కొంతమందిపై ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన కాజీపేట పోలీసులు కాజీపేట బ్రాంచ్ మేనేజర్ మండల కనకరాజు, డైరెక్టర్ మెరుగు దీక్షిత్ లను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసినట్టు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఆన్లైన్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టేముందు ఆ కంపెనీ యొక్క లావాదేవీలను సరిగ్గా చూసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కాజీపేట ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి, ఎస్ఐ నవీన్ కుమార్, కానిస్టేబుళ్లు సర్వేష్, శ్రీనివాస్, శ్రీధర్, భాస్కర్, సునీల్ కుమార్, వినయ్ కుమార్ లను ఏసీపీ అభినందించారు.



## అనారోగ్యంతో మాజీ మావోయిస్టు సారయ్య మృతి

**1979లో గద్దర్ స్థాపించిన జననాట్య మండలిలో సభ్యుడు**

**నాడు పీపుల్స్ వార్ నగర కమిటీ లో కొరియర్ గా కార్యకలాపాలు**

**లొంగిపోయిన అనంతరం పీపుల్స్ వార్ జరిపిన కాల్పుల నుండి తప్పించుకున్న సారయ్య**

**నేటికి వెన్నులో తుటా...**

కాజీపేట, వాయిస్ టుడే: మాజీ మావోయిస్టు(పీపుల్స్ వార్ కమిటీ) శేషాద్రి సారయ్య(60) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాజీపేట మండలం భట్టుపల్లికి చెందిన శేషాద్రి సారయ్య 1979 లో ప్రజా యుద్ధనౌక స్వర్గీయ గద్దర్ స్థాపించిన జననాట్య మండలి వరంగల్ జిల్లాలో కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో మొదటి తరంలోనే సారయ్య గద్దర్ వద్ద శిష్యుడిగా చేరారు. ఆవిధంగా గద్దర్ తో ఆటా పాటల్లో పాల్గొంటు పీపుల్స్ వార్ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అదే సమయంలో గద్దర్ జననాట్య మండలిలో ఉన్న కాజీపేట అంబేద్కర్ నగర్ కు చెందిన రాజేశ్వరి ని గద్దర్, వరవరరావు, లాంటి ప్రముఖుల ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం చేసుకున్నారు. అనంతరం పీపుల్స్ వార్ కమిటీలో చేరి సిటీ కొరియర్ గా పనిచేస్తున్న క్రమంలో పోలీసులు పెట్టిన ఇబ్బందులు, వేధింపులు తాళలేక భార్యాభర్తలు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు సారయ్య మీద తుపాకి పేల్చగా బుల్లెట్ గాయాలపాలై తప్పించుకొని కొద్దిరోజులు అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. కొద్దిరోజులకు తిరిగి వచ్చిన సారయ్య దంపతులు కాజీపేటలో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో సారయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె జన్మించారు. పదిసంవత్సరాల క్రితం సారయ్య చిన్నకుమారుడు అనారోగ్యంతో చనిపోయాడు. గత పదిహేను సంవత్సరాలుగా సారయ్య దంపతులు అల్ఫా ఓమెగా మినిస్ట్రీస్ లో సేవ చేస్తున్నారు. ఈ క్రమంలో గత నెల నుండి శ్వాసకోశ సమస్యతో భాధపడుతున్న సారయ్యను కొద్దిరోజుల క్రితం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించగా సోమవారం పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. మంగళవారం తెల్లవారుజామున ఎంజీఎం ఆసుపత్రిలో సారయ్య కన్నుమూశారు. సారయ్య మృతి వార్త తెలుసుకున్న స్టేట్ సీడ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఫోన్ ద్వారా సారయ్య కుటుంబసభ్యులను పరామర్శించి తన సంతాపం తెలియజేశారు.

## త్వరలో వరంగల్‌లో సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

**వరంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎంపీ డా.కడియం కావ్య**

**ఎంపీ కావ్య కృషితో దశాబ్దంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం**

**ఎంపీకి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సైతం వరంగల్ లో వెల్ నెస్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ త్వరలోనే వరంగల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారని ఎంపీ వివరించారు. వరంగల్‌తో సహా దేశవ్యాప్తంగా 22 కొత్త సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు అదనపు కార్యదర్శి రోలీసింగ్ లేఖ రాసారు. ఈ సెంటర్ల పనితీరును ప్రారంభించేందుకు అవసరమైన పోస్టుల సృష్టికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) నుండి ఆమోదం లభించిందని లేఖ లో పేర్కొన్నారు. అయితే ఈ ప్రతిపాదనను ఆర్థిక అనుమతి కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ (డీఓఈ)కు పంపగా కొన్ని వివరణలు కోరుతూ ఫైల్ పంపారని ఎంపీ కి అదనపు కార్యదర్శి వివరించారు. ప్రస్తుతం ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ స్పష్టీకరణలపై పనిచేస్తోందని ఈ విషయం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. వరంగల్ లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు, వ్యాధి నిర్ధారణ తదితర సదుపాయాలు కలగడంతో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉద్యోగ కుటుంబాలకు వైద్య ఆరోగ్య సంబంధిత సౌకర్యం లభిస్తుందని తెలియజేశారు. జిల్లాలో వెల్ నెస్ సెంటర్ కొరకు కృషి చేస్తున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచుల అరెస్టు దుర్మార్గం

**సర్పంచుల సంఘం గౌరవాధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట సర్పంచ్ మాదాసు రవి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఆదేశాల మేర మంగళవారం హైదరాబాదు ప్రజా భవన్ ప్రజావాణికార్యక్రమంలో సర్పంచ్లు పెండింగ్ బిల్లుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేసే కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలవడానికి వెళుతున్న క్రమంలో తెల్లవారముందుకే సర్పంచ్ అనేది కూడా చూడకుండా దొంగలాగా అక్రమ అరెస్టులు చేయడం మంచి పద్ధతి కాదనీ నెక్కొండ మండల సంఘం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మాదాసు రవిఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులను అరెస్టులు చేసి నిర్బంధించుడు ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరేంది కాదు అన్నారు. 17 నెలల నుంచి ప్రభుత్వాన్ని అనేకసార్లు వినతి పత్రాల ద్వారా బిల్లులు చెల్లించమని ప్రాధేయపడ్డాం అయినా కనికరం చూపించకుండా కక్షగట్టి బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం గ్రామపంచాయతీలకు సర్పంచ్ల పెండింగ్ బిల్లులు 153 కోట్లు విడుదల అనేది అవాస్తవం అని,ఇప్పటికైనా ప్రభుత్వం బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికల కు అయన ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.



## వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

### జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా, ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గానూ 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గానూ 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గానూ 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## ఈనెల 27 నుంచి యోగా కార్యక్రమాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 27: జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భం గా 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' అనే నినాదంతో హరిత యోగా, యోగా వాక్, యోగా సంగమం, యోగా ప్రభావ అనే నాలుగు కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్నట్టు ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ వైద్యాధికారి,అదనపు నోడల్ అధికారి డా.సౌమిని (వైద్యాధికారి),అదనపు నోడల్ అధికారి డా.శ్వేత (మెడికల్ ఆఫీసర్) మరియు కన్వీనార్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (డీపీఎం) తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎద్దుల భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈనెల 27 నుంచి జూన్ 21 వరకు గ్రామ, మండల స్థాయిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారుల పర్యవేక్షణలో యోగా శిక్షకుల చేత ఈ కార్యక్రమాలు నిర్వ హిస్తారన్నారు. యోగా కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందరు పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోయినపల్లిలో మొదటి రోజు పంచాయతీ, సిబ్బంది సహాయ సహకారాలతో యోగ శిక్షకులు కృష్ణహరి, అఖిల ,ఆశ వర్కర్స్ మరియు గ్రామ ప్రజలు ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ షాహాన బేగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




## మృతదేహాలకు భయపడుతున్న పాలకులు

### సుప్రీం కోర్ట్ సుమోటో గా స్వికరించాలి

### ఘటన కు సంబంధించి భాద్యుల పై కేసు నమోదు చేయాలి

ఖమ్మం, మే 27 ( వాయిస్ టుడే ): మావోయిస్టు మృత దేహాలను చూసి పాలకులు బయపడుతున్నారని అందుకే నంభాల కేశవరావు సహా ఎనిమిది మంది మృత దేహాలను అప్పగించలేదని వామ పక్ష ప్రజా హక్కుల సంఘాల నేతలు ఆరోపించారు శత్రు దేశాల సైనికులు యుద్ధం లో మరణిస్తే మృతదేహాలను స్వ దేశానికి అప్పగిస్తారని కానీ మావోయిస్టు మృతదేహాలను అప్పగించకుండా ప్రభుత్వం కిరాతకంగా వ్యవరించిందని తెలిపారు మంగళవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వామ పక్ష ప్రజా హక్కుల సంఘాల నేతలు మాట్లాడుతూ చత్తీస్గడ్ ప్రభుత్వం న్యాయస్థానానికి ఇచ్చిన హామీని సైతం నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు సజీవంగా పట్టుకొని అతి దగ్గర నుంచి కాల్చి చంపారని అందుకే మృత దేహాలను అప్పగించలేదని వారు తెలిపారు దశాబ్దాల పాటు ప్రజల పక్షాన పోరాడిన వారి మృతదేహాల ముందు తప్ప తాగి నాట్యం చేస్తారని ఇదెక్కడి మానవత్వం అని ప్రశ్నించారు కేంద్ర హెూం మంత్రి చత్తీస్గడ్ హెూంమంత్రి నారాయణపూర్ ఎస్పిపై కెసులు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు రాజ్యాంగబద్ధంగా శిక్షించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ని పాలకులే ఉల్లంఘిస్తున్నారని వారు తెలిపారు ఒక సైనిక అధికారి ఫోన్ చేస్తే రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని స్వదేశంలో ప్రజల కోసం పోరాడుతున్న వారు శాంతి చర్చలకు సిద్ధమంటే ఎందుకు స్పందించరని వారు ప్రశ్నించారు ఆదివాసీల మనుగడపైన సుప్రీంకోర్టు స్పందించాలని ఆపరేషన్ కగారును నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు మీడియా సమావేశంలో శాంతి సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్ సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగ0 హేమంతరావు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రజా పందా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ యన్ డీ నాయకులు లక్ష్మి నారాయణ సిసిఏ బాధ్యులు కాకి భాస్కర్ ఐవి రమణారావు రవి మారుత్ విజయ్ చిర్రా రవి వివిధ పక్షాల నేతలు ఎస్కే జానీ మియా ఎర్ర బాబు కే గోవిందరావుమాదినేని రమేష్ వై విక్రమ్ జాన్సీ ఖాసీం పాల్గొన్నారు.

## కిరణం షాపులో అంబర్ పాకెట్లు పట్టివేత



భీమదేవరపల్లి, మే 27,( వాయిస్ టుడే ప్రతినిధి):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ఎలగందుల కృష్ణమూర్తి కిరాణా షాపు లో 12,500 రూపాయల విలువ గల పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పోలీస్ వారు దర్యాప్తు చేస్తున్నారు.ఇకపై ప్రభుత్వం నిషేధించబడిన పొగ ఉత్పత్తులను అమ్మినా లేదా సరఫరా చేసిన వారిపై చట్టరిత్య చర్య తీసుకుంటామని, అలాగే పొగ ఉత్పత్తులను అమ్మిన లేదా సరఫరా చేసిన ఇట్టి సమాచారం పోలీసులకి తెలియజేయగలరు . పొగాకు ఉత్పత్తులు అమ్మిన అతనిపై

# దళారులను నమ్మొద్దు.... ఎవరికి రూపాయి ఇవ్వద్దు..

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### నియోజకవర్గానికి అదనంగా 1750 ఇండ్లు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

### త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### వేములవాడ రూరల్ మండలంలో 333 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని దళారుల మాటలు నమ్మి ఎవరికీ రూపాయి ఇవ్వవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ రూరల్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు 333 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు విప్, కలెక్టర్తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు.

### ప్రభుత్వం అందించే సహాయానికి ఎవరి పైరవీ అవసరం లేదు

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, మండలంలో 333 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

### నిర్మాణాలకు ఇసుక ఉచితం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం

సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు.

30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజ్యం, ఎంపీడీఓ, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ కార్యదర్శుల నిరసన

### ఎంపీఓకి వినతి పత్రం అందజేత

ముదిగొండ మండలం మే 27 వాయిస్ టుడే : గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసనలు చేపడుతున్నారు. వారు అదనపు పనిభారం, తక్కువ వేతనం, మరియు వారి సర్వీసుల క్రమబద్ధీకరణ కోసం డిమాండ్ చేస్తున్నారు ఈ సందర్భంగా ముదిగొండ మండల ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ముదిగొండ మండల ఎంపీఓ కిషోర్ వాల్మీకి కి పంచాయతీ కార్యదర్శులకు బయో మెట్రిక్ విధానం ద్వారా హాజరు నుండి మినహాయించాలని,గ్రామ పంచాయతీ జనరల్ బాడీ రిసాల్వ్ అయిన 15 నెలల నుండి గ్రామం లో జరిగే ప్రతి పనికి పంచాయతీ కార్యదర్శి బాధ్యులు అవుతూ తలకు మించిన భారంతో సొంత డబ్బులు ఖర్చు పెడుతూ వస్తున్నామని ఇప్పటి నుండి మేము ఆ ఖర్చులు బరించలేమని ,ఇతర డిపార్ట్మెంట్స్ పనులేమి మాకు అప్పగించవద్దని ,ఇప్పటి వరకు పెట్టిన ఖర్చులు వెంటనే వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని రిప్రజంటేషన్ అందజేశారు అనంతరం పలు ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు అనిల్,ఉపాధ్యక్షులు విజయ రామారావు, జనరల్ సెక్రటరీ మరీదు రాధిక,పంచాయతీ కార్యదర్శులు మురళీ,రామకృష్ణ, లక్ష్మి,నగేష్,సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎడవెల్లి దేవస్థాన శంఖుస్థాపన పనులను పరిశీలించిన తహాశీల్దార్



ముదిగొండ మండలం మే 27 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో ఉన్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పునః ప్రతిష్ఠ మహెూత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన, మహాయాగం, పూజా కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమాల నేపథ్యంలో ఏర్పాట్లు తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో కోనేరు, శుభ్రత, నీటి సదుపాయాలు, రహదారి దారులు, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. గ్రామస్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, దేవస్థాన పునః ప్రతిష్ఠ మహెూత్సవం యావత్ గ్రామానికి ఒక పండుగ వంటిదని, స్థానికుల సహకారంతో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, నిర్వాహకులు కలిసి పనిచేయాలన్నారు. తహశీల్దార్తో పాటు కందిమల్ల వీరబాబు, చెరుకుపల్లి రాంబాబు, దొంతగాని రామయ్య, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

# భూవివాదంలో మహిళను హత్య చేసిన మనోజ్ అనే రౌడి షీటర్,ప్రోత్సాహించిన తల్లి అరెస్ట్, రిమాండ్‌కి తరలింపు

### హత్య చేయడానికి ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా: 2023 సం.లో హత్య కేసులో,దొంగతనం,బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందుతుడిగా మనోజ్.. పలు కేసులలో నిందుతుడిగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మనోజ్ పై 2024 సంవత్సరంలో రౌడి షీట్ ఓపెన్

పలు కేసుల్లో నిందుతునిగా ఉన్న మనోజ్ కి కోర్టు ద్వారా త్వరగతిన శిక్షలు పడే విధంగా కృషి.లి

పాత నేరస్థులు తరచు నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్.

చందుర్తి మండల పరిధిలోని మహిళ హత్య కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం రోజున ఒక ప్రకటనలో వెల్లడించిన జిల్లా ఎస్పీ.

నిందుతులు వివరాలు.

1.బొల్లు మనోజ్ %ం/శీ% స్వామి %ఖస్త్రవ:20ఎ%,చందుర్తి.

2.మోహినవ్వా ఏమల్లవ్వ %ఖస్త్రవ%:52,చందుర్తి.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....

చందుర్తి మండలనికి చెందిన బొల్లు మల్లవ్వ



%ఖస్త్రవ%:57 అను వారికి బొల్లు మనోజ్ %ం/శీ% స్వామి %ఖస్త్రవ:20ఎ% అనే వారికి గత కొంత కాలంగా భూమి విషయంలో గొడవలు జరుగగా ఎలాగైనా బొల్లు మల్లవ్వ అనే వారి అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో బొల్లు మనోజ్ తల్లి అయిన మోహినవ్వా ఏమల్లవ్వ ప్రోత్సాహంతో కక్ష్యపూరితంగా బొల్లు మనోజ్ నిన్నటి రోజున సాయంత్రం వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లే దారిలో చందుర్తి మండలం పెద్దమ్మ గుడి సమీపంలో కొబ్బరి బొండాలు కొట్టే కత్తి తో బొల్లు మల్లవ్వ పై దాడికి పాల్పడి హత్య చేసి చందుర్తి పోలీస్ స్టేషన్లో లొంగిపోగా చందుర్తి పోలీసులు హత్య చేసిన బొల్లు మనోజ్ అతన్ని ప్రోత్సాహించిన తల్లి మోహినవ్వా లపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి హత్య కు ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.

2023 సం.లో హత్య కేసులో, దొంగతనం,బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందుతుడిగా ఉన్న మనోజ్ ని గతంలో రెండు కేసులల్లో జువైనల్ హెూమ్ కి మరియు రెండు కేసులలో రిమాండ్ చేయడం జరిగిందని,పై కేసులు కోర్టులో ట్రయల్ నందు ఉన్నందున కోర్టు మానిటరింగ్ సిస్టం బలోపేతం చేసే తగరచు రివ్యూ చేస్తూ నింధితునికి శిక్షలు పడే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుదన్నారు.పలు కేసులల్లో నిందుతుడిగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మనోజ్ అనే వ్యక్తి పై 2024 సంవత్సరంలో రౌడి షీట్ ఓపెన్ చేసి నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిదని పలు మార్లు చందుర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో సత్ప్రవర్తనతో మెలగాలని పలు సార్లు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

పాత కేసులల్లో నిందితులుగా ఉండి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయాభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో రౌడి షీటర్స్ పై నిరంతరం నిఘా కఠినతరం చేయడం జరుగుతుందని తెలిపారు.



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం.......

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్, వాయిస్ టుడే : సిర్పూర్ నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీ అధ్యక్షులు, తాలూకా కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. కాగజ్‌నగర్ పట్టణంలోని బట్టు పెళ్లి చౌరస్తాలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఈ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి గౌరవాధ్యక్షులుగా గజ్జి రామయ్య, పెద్దపల్లి కిషన్ రావు, తాటి రామచందర్, పుప్పాల సత్యనారాయణ హాజరై,నిర్వాచితులను అభినందించారు. సంఘం సేవల విస్తరణ, ఐక్యత, అభివృద్ధి పట్ల కట్టుబాటును వ్యక్తం చేశారు.సన్మానితుల వివరాలు:మండల కమిటీలు:బెజ్జూరు మండలం: అధ్యక్షులు గురజాల వెంకన్న,కౌటాల మండలం: అధ్యక్షులు పెద్దపల్లి రాజన్న, ప్రధాన కార్యదర్శి సకినాల సురేష్, కోశాధికారి సకినాల మహేష్, సభ్యుడు రత్నం శంకర్, చిన్నతిమ్మాపూర్ గ్రామ కమిటీ: అధ్యక్షులు ఇందూరి భూమయ్య,చింతలమానపల్లి మండలం: అధ్యక్షులు బాల్ ధారపు రాజన్న,సిర్పూర్ మండలం: అధ్యక్షులు బొడ్డు రాజన్న, సభ్యులు మచ్చ సుధాకర్, పాతట్ల హనుమంతు, పిరిసింగుల సుభాష్,కాగజ్‌నగర్ టౌన్: అధ్యక్షులు సిద్ధం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొదారి అంజన్న,పెంచికలపేట మండలం: అధ్యక్షులు బూరుగు తిరుపతి,చింతగూడెం గ్రామం: అధ్యక్షులు సత్యం శెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బర్ల కిరణ్,తాలూకా కమిటీ అధ్యక్షులు: సుంకరి తిరుపతి,ప్రధాన కార్యదర్శి: గోలేం వెంకటేశం,కోశాధికారి: కస్తూరి అఖిలేష్,యువక మండల అధ్యక్షులు: ఉప్పు సంపత్,సంయుక్త ప్రధాన కార్యదర్శి: తన్నీరు పోచం,గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ, సంఘం రిజిస్ట్రేషన్ నం. 203/70తో హైదరాబాదులోని మహాసభకు అనుబంధంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. సభ్యత నమోదు పేరుతో మానేదిగా బుక్కులు తిరుగుతున్నదానికి తమ సంఘానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులసర్టిఫికెట్ల జారీకి భవిష్యత్తులో సంఘ భవనాన్ని కేంద్రంగా మారుస్తామని వెల్లడించారు.తాలూకాలోని అన్ని మండలాల నాయకుల ఏకగ్రీవ సమ్మతితో తాలూకా కమిటీని ఎంపిక చేయడం, సంఘ ఐక్యతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.



## ప్రకాశం స్టేడియం నందు నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల ఏర్పాట్ల పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే27:సింగరేణి సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకముగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జూన్ 2 వ తేదీన 11 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుక నిర్వహణ ఏర్పాట్లను మంగళవారం న జిఎం(వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్ జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సి%డ%ఎండి ఎన్.బలరామ్ , ముఖ్య అతిథి గా పాల్గొనే ఈ ప్రధాన వేడుకల వేదిక, ఇతర ఏర్పాట్ల గురించి జిఎం(వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్ జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు, సింగరేణీయులకు వారి కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమములో జిఎం(వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్ జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ తో పాటు ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆకస్మికంగా నర్సరీలను తనిఖీ చేసిన సీఈఓ విద్య లత

భీమదేవరపల్లి, మే 27,( వాయిస్ టుడే ప్రతినిధి): హనుమకొండ జిల్లా పరిషత్ సిఈఓ విద్యాలత మంగళవారం రోజున ముల్కనూర్ ,భీమదేవరపల్లి గ్రామా పంచాయతీల పరిధి లోని నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. గ్రామాలలోని డ్రైనేజిల పరిశు భ్రత కోసం కమ్యూనిటీ సోక్ పిక్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వీరేశం, ఏ పి ఓ కుమారస్వామి, కార్యదర్శిలు పూర్ణాచెందర్, రాజకుమార్, టి ఏ లు రవి, లావణ్య, తో పాటు ఫిల్డ్ అసిస్టెంట్ లు కృష్ణ ,శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళా మృతి



మిర్యాలగూడ మే 27(వాయిస్ టుడే )మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ కు చెందిన కొల భాగ్యమ్మ(54) శుక్రవారం అనగా ఈ నెల 10 న వడ దెబ్బతో మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు ఇటీవల ఎండలు ఉధృతం కావడంతో ఎండ వేడిమికి తట్టుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులలో ఒకరైన కుమారుడు కోలా నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సహాయం అందించాలని ప్రభుత్వ అధికారులను వేడుకొంటున్నారు

# ముదిగొండ మండలంలో మూత పడుతున్న కంకర క్రషర్లు





### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతికి వెళ్తున్న కంకర క్రషర్లు.

### ఇక్కడ అధికారులు, నాయకుల వత్తిళ్లు తట్టుకోలేక మూత పడుతున్నట్లు సమాచారం...

### పెరగనున్న ధరలు.. సామాన్యులకు సైతం ఇక దొరకని కంకర

ముదిగొండ మండలం మే 27 వాయిస్ టుడే : నిత్యం రణగొణ ధ్వనుల మధ్య 24 గంటలు సైతం నడిచే మిషన్లు ఇక మూగబోయాతున్నాయి అనే చెప్పాలి ఎప్పుడు కాస్త విశ్రాంతి దొరుకుతుందా అని చూసే కూలీలు ఇప్పుడు పనిలేకపోవటంతో ఉపాధి కోల్పోయి కుటుంబం భారంతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో పది కంకర క్రషర్లు ఉండగా నిత్యం భారీ యంత్రాలు పని చేస్తూ పెద్ద పెద్ద రాల్లు పిండి చేసి కంకర, దస్టుగా మారుస్తుంటాయి. కంకర దస్టుకు సైతం మార్కెట్ లో విపరీతమైన డిమాండ్ ఉంది. క్రషర్లలో రోజు రూ. లక్షల్లో వ్యాపారం చేస్తు వందల కుటుంబాలకు ఉపాదిని కల్పిస్తుంది అలాంటిది క్రషర్లు మూతపడ్డాయి ఏ క్రషర్ వద్దకు వెల్లినా మైనింగ్ అధికారులు మూసేయమన్నారు అనే సమాదానమిస్తున్నారు గతంలోనే మండలంలోని ప్రతి క్రషర్ వద్దకు వెల్లిన మైనింగ్ అధికారులు క్రషర్లు ఆపాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం క్రషర్లకు ఎటువంటి ముందస్తుగా ఎటువంటి నోటీసు కూడా ఇవ్వకుండానే అన్ని క్రషర్లకు బంద్ చేయించారనే అరోపనలు కూడా బలంగానే గతంలో వినిపించాయి. పనులు నిలిపి వేసి ఆదాయాన్ని ఎందుకు పొగొట్టుకుంటున్నారు జోరుగా చర్చ జరుగుతన్నది. మధిర నియోజకవర్గంలో ఇటీవల వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల జరుగుతుండగా కంకర, డస్ట్ ప్రధాన ముడిసరుకు. మండలంలో అధికంగా ఉన్న కంకర క్రషర్లు కోట్ల రూపాయల ఆర్డర్లు వచ్చినట్లు సమాచారం..

### గతంలోనే నెల రోజులు పాటు ఆగిన క్రషర్లు...

కూలీలకు రోజులు గడుస్తున్న క్రషర్లపై ఎటూ తేలకపోవటంతో మేము చెప్పే వరకూ రావద్దని వర్కర్లకు చెప్పటంతో తమ ఉపాది ఎక్కడ పోతుందేమోనని వారు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని సుదూర ప్రాంతాలకు సైతం ఇక్కడ నుంచి కంకర, డస్ట్ తీసుకెళ్తారు అన్ని క్రషర్లు మూతపడటంతో నిర్మాణ పనులు చేస్తున్న వారూ ఇబ్బంది పడుతున్నారు. కొద్ది రోజులు ఇలాగే కొనసాగితే నిర్మాణ పనులు ఆగిపోయి ఆ కార్మికులు సైతం ఉపాది కోల్పోయే ప్రమాధం ఉన్నది.

### ముదిగొండ నుండి అమరావతికి వెళుతున్న క్రషర్లు

మండలంలో ఉన్న రెండు మూడు క్రషర్లు మిషనరీతో సహా అమరావతికి వెళుతున్నట్లు సమాచారం. దీంతోనే ఇక్కడ అధికారుల వత్తిళ్లు తట్టుకోలేకనే ఇక్కడ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతికి వెళ్లేందుకు సిద్ధమయ్యారని సమాచారం ముదిగొండలో మొట్టమొదటి 40 సంవత్సరాలు క్రితం పెట్టిన పటేల్ కంకర క్రషర్ కూడా స్క్రాప్ కు పడేశారు, ఇన్ని సంవత్సరాలగా మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తూ నేడు మాత్రం క్రషర్లు మిషనరీ మూగబోవటంతో కూలీలు ఒక సారిగా రోడ్డున పడ్డారు.

### అమాంతం పెరగనున్న కంకర ధరలు...

ప్రస్తుతానికి మండల ప్రజలకు అందుబాటులో ఒక టన్ను రాక్ స్టాండ్ రూ.400/-, ఎంఎం మెటల్ రూ.400/-, %మా×%-20 ఎంఎం మెటల్ రూ.500/-, %మా×%-10 ఎంఎం మెటల్ రూ.350/-, %+ూదీ% రూ. 350/- కలవు. ఇప్పుడు మండలో క్రషర్లు మూతపడదంతో ధరలు అమాంతం పెరగనున్నాయి. ఒక టన్నుకి రెండు, మూడు వందలు ఒకే సారి పెరుగుతున్నట్లు సమాచారం. ఇదే నిజమయితే సామాన్య ప్రజలకు ఇక కంకర అందుబాటులో లేదనే చెప్పాలి.

## రైతులు అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం..!

### కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం

### గతం కంటే వరి అధిక దిగుబడి : మాజీ మంత్రి జీవన్ రెడ్డి



రాయికల్(వాయిస్ టుడే): అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టగా తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తమ రైతుల సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కంటే ఈసారి వరి పంట అధికంగా వచ్చింది అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిలర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.

కొనుగోలు కేంద్రాలలో దాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి తూకాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు,యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి రాజేష్, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఉప్పు లక్ష్మణ్,సత్యం,జలపతి రెడ్డి,మధు,పాదం రాజు,జలందర్ బోదాసు జలపతి మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

### అనారోగ్యంతో బాధపడుతున్న ఫోటోగ్రాఫర్ పాలోజి శ్రీనివాస్

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: గత మూడు దశాబ్దాలుగా ఫోటోగ్రాఫర్ గా రాణిస్తూ సేవలను అందించిన శాంతి ఫోటో స్టూడియో వ్యవస్థాపకులు పాలోజి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై పెరాల్సిస్ వచ్చింది. దీంతో వివిధ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని ఇంట్లోనే కాలం గడుపుతున్నాడు. తోటి మిత్రులు ఫోటోగ్రాఫర్లు కలిసి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యంతో పాటు భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అజీముద్దీన్, ఉపాధ్యక్షులు మారోజు కుబేర స్వామి, పాడ శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి శ్రీధర్, హరీష్, ఏం డి ఫక్రుద్దీన్ ,ఎండి షాదుల్, నరసింహా చారి, శంకర్, బస్వాపురం కృష్ణ, వేముల శ్రీధర్ నాగుల శివ, నరసింహులు, పెంజర్ల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.ం

# గిరిజన మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలి

### మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే27: జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్య ల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు నిర్వహణ కు తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐ టిడిఏ పి. ఓ రాహుల్ ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర తో కలిసి టిజీ ఎం డి సి, ఐ టి డి ఏ మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు. అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవ నోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ కు ఐటిడిఎ ద్వారా అవసరమైన వాహనాలు యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్తుందన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటున అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 మరియు ములుగు జిల్లాలో మూడు ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్థవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.